
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురము
శ్రీ సత్యసాయి
గురువారం, 15 జనవరి 2026
పేజీలు 12








# నిబంధనలకు పాతర..

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో కళ్ళుగప్పి నిబంధనలకు పాతరసి వ్యవహారాన్ని నడుపుతున్నారు. ఉన్నతాధికారుల కనీసన్నులలో ఈమె వ్యవహారం అత్యంత చర్చనీయాంశంగా మారింది.

## స్వీపర్లను ఎఫ్ఎన్ఒలుగా మార్చి...

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో దారుణం

తప్పిదాలు జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు

గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం...

అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ మెడికల్ కళాశాలలో స్వీపర్లుగా వ్యవహరిస్తున్న వారిని ఏకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎఫ్ఎన్ఓలుగా మార్చారు. దీనికి సంబంధించి ఎలాంటి నిబం ధనలు లేకపోయినా కేవలం తమ స్వార్థ వ్యవహారాలతో గుట్టు చప్పుడు కాకుండా కనీస బాధ్యతను మరిచి ఈ వ్యవహారం చేయడంపై ఏకంగా సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. వారిని సాధారణ ఎఫ్ఎన్ఓలుగా వారిని అత్యంత బాధ్యతయుతమైన వర్కర్లుగా మార్చారు. ఏదైనా తప్పిదం జరిగితే వారి పరిస్థితి ఏమిటని పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి.

మిగతా 2లో

# ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో, భోగభాగ్యాలతో, సిరి సంపదలతో తులతూగాలని, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆకాంక్షించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పర్యావరణ కేశవ్ రాష్ట్ర ప్రజలకు బుధవారం ఒక ప్రకటనలో సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మకర సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలందరూ సహృద్భావ వాతావరణంలో ఆనందగా జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అందరూ సుఖ సంతోషాలతో, భోగభాగ్యాలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

## గుట్టుచప్పుడు కాకుండా ప్రారంభం..

ప్రజా ప్రతినిధులు కనపడలేదా..?

గుర్రు మంటున్న అధికారపక్ష నేతలు

08

## విభజనతో రూ.107 కోట్ల ఆదాయాన్ని కోల్పోయిన గుంతకల్లు రైల్వే డివిజన్...

-మరోమారు కుదింపుకు గురైన గుంతకల్లు రైల్వే డివిజన్..

-రాయలసీమపై తీవ్ర ప్రభావాన్ని చూపిన దక్షిణ కోస్తా...

04




## పాల వెంకటాపురం జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

దేవి మాత ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలి

ఎమ్మెల్యేకు పూలవర్షం కురిపించిన పాల వెంకటాపురం ప్రజలు

కొల్లాపురమ్మ దేవి కి ప్రత్యేక పూజలు చేసిన - ఎమ్మెల్యే

08





# భోగి త్యాగానికి పునరుత్థానికి ప్రతీక

- నేటి తరం మన సంస్కృతుల్ని, పండుగల్ని కాపాడుకోవాలి
- సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పరిటాల శ్రీరామ్ పిలుపు
- ధర్మవరం కాలేజ్ గ్రౌండ్ లో ఘనంగా సంక్రాంతి వేడుకలు
- అలరించిన ముగ్గుల పోటీలు

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: భోగి పండుగ త్యాగానికి పునరుత్థానికి ప్రత్యేకంగా నిలుస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ పేర్కొనగా నేటి తరం మన సంస్కృతిని పండుగలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం ధర్మవరం పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్‌లో జరిగిన సంక్రాంతి సంబరాల కార్యక్రమాల్లో ధర్మవరం ప్రభుత్వ హై స్కూల్ మైదానమునందు నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో మంత్రి సత్య కుమార్ ఎస్పీ సతీష్ కుమార్ దంపతులతోపాటు ధర్మవరం నియోజకవర్గం పరిటాల శ్రీరామ్ జనసేన నేత చిలకం మధుసూదన్ రెడ్డి ఇతర ప్రముఖులు, కూటమి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంత పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించడం చిన్న విషయం కాదని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ అన్నారు. మంత్రి సత్యకుమార్ ధర్మవరానికి నిజమైన పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చారన్నారు. సంక్రాంతి అంటే రైతుల పండుగ అని.. ఇక్కడ రైతులకు ఉపయోగపడే విధంగా అత్యాధునిక పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ స్టాల్స్ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. గతంలో సంక్రాంతి లాంటి పండుగలు వస్తే ఎంతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించే వారన్నారు. కానీ కాలం మారుతున్న కొద్ది కొన్నింటినీ మర్చిపోతున్నామన్నారు.

మిగతా 4లో



## జాతరలో పాల్గొన్న యువ నాయకులు ధర్మతేజ

**ధర్మతేజ, గోపి కు ఘన సన్మానం చేసిన పాల వెంకటాపురం ప్రజలు**



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలు వెంకటాపురం గ్రామంలో కొల్లాపూరమ్మ దేవి జాతరలో యువ నాయకులు ధర్మ తేజ, చిత్తదుర్గం గోపి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం దేవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలతో దేవీ జాతరలో వీరు పాల్గొన్నారు. జాతరలో పాల్గొన్న ధర్మ తేజ, చిత్రదుర్గం గోపికు ప్రజలు ఘన సన్మానం చేసి నీరాజనం పలికారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో వేంపల్లి నాగేశ్వర్ రాజు (53) నివాసం ఉండే ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. అక్కడిస్థానికులు తెలిపిన వివరాల మేరకు, మృతుడు సొంత గ్రామం అన్నమయ్య జిల్లా రాయచోటి గ్రామానికి చెందిన వాడని, గత 20 సంవత్సరాలు నుంచి డిఎంసి కంకర మిషన్ లో తార్ ప్లాంట్ ఆపరేటర్ గా పని చేస్తూ గుండ్లపల్లి గ్రామంలో జీవనం సాగించేవాడిని, అతనొక్కడే గుండ్లపల్లి గ్రామంలో గది అద్దెకి తీసుకొని నివాసం ఉండేవాడని తెలిపారు. పండగ సందర్భంగా సెలవు ఉండడంతో అతని నివాసమున్న ఇంట్లో బుధవారం ఉరి వేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంకా వివరాలు కుటుంబ విషయాలు తెలియాల్సి ఉంది.

## 15న హెచ్ఎల్సీకి సాగునీరు బంద్

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** కనేకల్ హెచ్ఎల్సి సబ్ డివిజన్ పరిధిలోని బొమ్మనహాల్ హెచ్ ఎల్ సి కాల్వకు సాగునీరు ఈ నెల 15వ తేదీ బంద్ చేస్తున్నట్లు హెచ్ ఎల్ సి అధికారులు వెల్లడించారు. ఇప్పటికే ప్రధాన కాలువలకు సాగునీరు తగ్గించారు. నేడు గురువారం పూర్తిగా కాలువలకు నీటి సరఫరా నిలిపివేస్తున్నారు.



## ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**బొమ్మనహాల్ ఎంపీపీ ముల్లంగి నాగవేణి**



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలంతా సుఖ సంతోషాలతో, భోగ భాగ్యాలతో, సిరి సంపదలతో తులతూగాలని, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని బొమ్మన హాల్ నూతన ఎంపీపీ ముల్లంగి నాగవేణి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మకర సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలందరూ సహృద్భావ వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని, అందరూ సుఖ సంతోషాలతో భోగ భాగ్యాలతో పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లేలా భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆమె కోరారు.

## భూ కబ్జాలు, దౌర్జన్యాలపై 16న ఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా..

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటప్రసాద్, అతను అనుచరుల భూకబ్జాలు, దౌర్జన్యాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించాలని సిపిఐ నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని సిపిఐ కార్యాలయంలో ఆయన నగర సహాయ కార్యదర్శిలు బి రమణ, వి కృష్ణుడితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నగరంలో రోజురోజుకు ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని, ప్రజలకు న్యాయం చేసిన ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటప్రసాద్.. అతనే తన అనుచరులు ద్వారా.. పేదల భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకుంటూ... వైన్ షాపులు, ఇతర వ్యాపార దుకాణాలలో వాటాలు ఇవ్వక పోతే.. బెదిరింపులు పాల్పడుతూ.. రౌడీయిజంకి దిగడం దుర్మార్గమని తెలిపారు. అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. అనంత అర్బన్ లో జరుగుతున్న పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎమ్మెల్యే దౌర్జన్యాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే భూకబ్జాలు, అక్రమాలను అరికట్టడంలో పోలీసులు అధిక వైఫల్యం చెందారని, ఇందుకు నిరసనగా ఈనెల 16న జిల్లా పోలీస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు అల్లిపిరా, ఎల్లుట్ల నారాయణస్వామి, చాంద్ బాషా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు పాతర...

▸▸ మొదటి పేజీ తరువాయి

**నిబంధనలకు విరుద్ధంగా.. :**
రాజు మనవాడైతే కొరడా దెబ్బలకు కొదువ ఉండదనే సామెత ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని కొందరు ఉన్నతాధికారుల దౌర్భాగ్యమైన పరిపాలన వ్యవహారంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నిత్యం చర్చనీ అంశంగా మారుతుంది. ఎఫ్ ఎన్ ఓ అంటే పదవ తరగతి విద్యార్హత కలిగి తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ ధ్రువీకరణ పత్రం ఉంటేనే వారు ఎఫ్ ఎన్ ఓ లుగా అర్హులు. కానీ ఆ నిబంధనలను పూర్తిగా పాతరేసి ఇక్కడి అధికార యంత్రాంగం అందరి కళ్ళుగప్పి వ్యవహారాన్ని చక్కబెడుతున్నారు. సాధారణమైన సిబ్బందికి కేటాయించిన విధంగా వారితో ఏకంగా నైట్ షిఫ్టులను కూడా చేయిస్తూ వారిపై తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ వ్యవహారం ఏమాత్రం బయటపడకుండా అత్యంత చాకచక్యంగా వ్యవహారాన్ని నడిపిస్తున్న ఆ ఉన్నతాధికారి వ్యవహారంతోనే ఈ వ్యవహారం బయటపడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ అదేవిధంగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ తో పాటు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కూడా చొరవచూపి వారిపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

**వారిని ప్రభుత్వం మెడికల్ కళాశాలకు కేటాయిస్తూ ఉత్తర్వులు అందిన...:** ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించి స్వీపర్లను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి గతంలో కేటాయించారు. వారిని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఈ వ్యవహారం ఉందనే నెపంతో తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఇటీవల ఉన్నతాధికారి వారిన తిరిగి వారిని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు కేటాయించాలని ఉత్తర్వులను జారీ చేశారు. కానీ ఇక్కడ మామూళ్ల మత్తులో తూగుతున్నవో అధికారి వారిని అక్కడికి పంపకుండా మొత్తం ఉత్తర్వులను తన కనుసన్నలతో బయటికి రాకుండా చేస్తున్నారంటూ సంబంధిత సిబ్బంది తీవ్ర ఆందోళన చేపట్టారు. ఈ విషయంలో వారికి భారీ మొత్తంలో డబ్బులు అందాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు కేంద్ర బిందువుగా ఉన్న అధికారిపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

## గరికపాటి నరసింహారావు రాకకు ఏర్పాట్లు సిద్ధం చేసిన అవినాష్, గోపి

**గరికపాటి ఆధ్యాత్మిక విచారణ కోసం కరణం చిక్కప్ప మైదానంలో వేదిక**

**ఫిబ్రవరి ఏడవ తేదీకి సర్వం సిద్ధం**

**ఆధ్యాత్మిక కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా పాల్గొనాలి - చైర్మన్ అవినాష్**

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు, స్వామి వారి భక్తాదులు, ఆలయ చైర్మన్ అవినాష్ చౌదరి, కళ్యాణి వైన్స్ అధిపతి చిత్రదుర్గం గోపి అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ అవినాష్ చౌదరి, చిత్రదుర్గం గోపి మాట్లాడుతూ ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాల మేరకు పట్టణంలో కని విని ఎరుగని రీతిలో పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలు జరిపేందుకు ప్రజల సహకారంతో కృషి చేస్తున్నామన్నారు. పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలకు ఆధ్యాత్మిక గురువు, విచార యోధుడు, బ్రహ్మ శ్రీ గరికపాటి నరసింహారావు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని, ఫిబ్రవరి ఏడవ తేదీ సాయంత్రం 6 గంటలకు కరణం చిక్కప్ప మైదానంలో భక్తాదులకు, ప్రజలకు, భారీగా ఆధ్యాత్మిక కార్యక్రమానికి పాల్గొననున్న రెండు రాష్ట్రాల ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, అన్ని సౌకర్యాలను సంపూర్ణంగా ఏర్పాట్లు చేస్తున్నామని వారు పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలు, ఆధ్యాత్మిక గురువు గరికపాటి నరసింహారావు విచారణ, ఉపన్యాసం ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవతో ప్రజలకు ఈ మహోత్సవమైన ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అవినాష్ పేర్కొన్నారు. ఫిబ్రవరి ఏడవ తేదీ ఆధ్యాత్మిక విచారణ కార్యక్రమానికి ప్రజలందరూ పార్టీలకు అతీతంగా పాల్గొని ఆధ్యాత్మిక గురువు ఉపన్యాస కార్యక్రమంలో పాల్గొనాలని నియోజకవర్గ ప్రజలకు చైర్మన్ అవినాష్ చౌదరి, చిత్రదుర్గం గోపి విజ్ఞప్తి చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించడం పూర్వాజిత పుణ్యంగా భావిస్తున్నామని వారు పేర్కొన్నారు. అనంతరం వాహన పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భక్తాదులకు, బారి గేట్లను ఏర్పాటు చేసి సభ ప్రాంగణానికి వచ్చిన వారికి పట్టాభి రామస్వామి దర్శనభాగంతోపాటు, ఆధ్యాత్మిక విచారణ కార్యక్రమాన్ని అందించడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని వారు పేర్కొన్నారు.



## బెలుగుప్పలో శతాధిక వృద్ధుడు మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రానికి చెందిన అక్కిశెట్టి దోణప్ప (101) బుధవారం ఉదయం మరణించారు. సంక్రాంతి పర్వదినమైన భోగి రోజు అక్కిశెట్టి దోణప్ప మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తుది శ్వాస విడిచారు. మృతుడికి ఐదుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు, మనవళ్ళు మనవరాళ్ళు, ముని మనవళ్ళు, ముని మనవరాళ్ళు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.

## దోమల వ్యాప్తి నిర్మూలనకు క్రిమిసంహారక మందుల పిచికారి

**బాలికల వసతిగృహం, కేజీబీవీ కళాశాలల్లో మందుల పిచికారి**



**విడపనకల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు, జిల్లా మలేరియా అధికారి డి ఓబులు సమక్షంలో మండలంలోని విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా బాలికల వసతి గృహం, కేజీబీవీ, రెసిడెన్సి పాఠశాలల్లో దోమల నియంత్రణకు క్రిమిసంహారిక మందులు పిచికారి చేసినట్లు ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి తెలిపారు. దోమల నిర్మూలనకు బుధవారం మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో మలేరియా వర్కర్లు పలు వసతి గృహాల్లో మందులను పిచికారి చేశారు. దోమ కాటు బారి నుంచి విద్యార్థులను రక్షించడానికి మలాథియన్ డబ్ల్యూ డి పి 25 శాతం క్రిమిసంహారక మందును పలు వసతి గృహాల్లో స్ప్రే చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని ఉరవకొండ, విడపనకల్, వజ్రకరూర్ మండలాల్లోని 29 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో సంక్రాంతి సెలవులు ముగిసేలోపు మందుల పిచికారికి విస్తృత చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మలేరియా సహాయ అధికారి నూర్ మహమ్మద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కబడ్డీ పోటీలు

**గెలుపొందిన వారికి బహుమతులు అందజేత**



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ క్రీడా సంబరాలకు ముఖ్య అతిథులుగా రాయదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, తనయుడు, యువ నాయకులు కాలవ భరత్, రాయదుర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బొమ్మనహాల్ మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు క్రీడాభిమానులు అందరూ తరలి వచ్చారు. కబడ్డీ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహాల్ ఎంపీపీ భర్త ముల్లంగి నారాయణస్వామి, టిడిపి నాయకులు పయ్యావుల మోహన్, పయ్యావుల అనిల్, మండల కన్వీనర్ బలరాంరెడ్డి, తుంగభద్ర ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి, మళ్లీ, తిప్పే స్వామి, రమేషు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెలుగుప్ప గ్రామంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో స్థానిక చెరువు గట్టు సమీపంలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామివారికి బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గురుస్వాములు పదిమంది అయ్యప్ప స్వాములకు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఇరుముడి కార్యక్రమంలో బంధువులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములు వాహనాల్లో శబరిమలైకి తరలి వెళ్లారు.

## ప్రజా ప్రభుత్వమా ప్రైవేట్ వ్యక్తుల ప్రభుత్వమా ?

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : ఇది ప్రజా ప్రభుత్వమా లేక ప్రైవేట్ వ్యక్తుల ప్రభుత్వమా అని సిపిఐ నాయకులు మండిపడ్డారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా భోగి రోజున గుంతకల్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద సిపిఐ నాయకులు బుధవారం ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలను పేపర్లలో రాసి భోగిమంటల్లో వేసి కాల్చారు. ఈ కార్యక్రమం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోవింద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, జిల్లా అమాలి యూనియన్ అధ్యక్షులు మహేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుల దేవేంద్ర, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పబ్లిక్, ప్రైవేట్, పార్ట్నర్షిప్ మెడికల్ కాలేజీలను నడపాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వం పూనుకున్నదని, ఇది ప్రజా ప్రభుత్వమా లేక ప్రైవేటు వ్యక్తుల ప్రభుత్వమా ప్రవేట్ వ్యక్తుల



భాగస్వామ్యం చేసి నడిపితే పేద విద్యార్థులకు మెడికల్ కాలేజీలో సీట్లు దొరుకుతాయా ఒకసారి ప్రభుత్వం ఆలోచన చేయాలని అన్నారు. పేద విద్యార్థులకు చదువు అందేటట్లుగా ప్రజా ప్రభుత్వం చూస్తుందా, ప్రైవేటు వ్యక్తుల ప్రభుత్వం ధన సంపాదన చూస్తుందా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల ప్రజలకు, రైతులకు తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి మకర సంక్రాంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ భోగి భాగ్యాలతో, మకర సంక్రాంతితో మండల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన పిలుపునిచ్చారు.

## గ్రీన్ అంబాసిడర్స్‌కు దుస్తులు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : స్వచ్ఛ భారత్ స్వచ్ఛ గ్రామ లో భాగంగా మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గ్రామంలో అహర్నిశ ములు గ్రామ పరిశుభ్రత కోసం పనిచేస్తున్న గ్రీన్ అంబా జిడర్స్ కు తెలుగుదేశం పార్టీ నాయకులు దుస్తులు పంపిణీ చేశారు. బుధవారం మండలంలోని గొల్లపల్లి గ్రామ సచివాలయం వద్ద ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల కన్వీనర్ కాలవ సన్నన్న కృషితో మండల నాయకులు విలేజి ఇంచార్జ్ ముత్తయ్య, సర్పంచ్ జయన్న, మాజీ సర్పంచ్ వెంకటేశులు, విద్యా కమిటీ చైర్మన్, జంగలి తిప్పేస్వామి, గ్రామ అధ్యక్షులు గోవిందప్ప, ల సంక్రాంతి పండుగను సందర్భంగా గ్రామ పరిశుభ్రత కోసం పనిచేస్తున్న కుటుంబాలు సుఖశాంతులతో జీవించాలని వారు కోరారు.

## కొల్లాపురం జాతరకు విచ్చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని బ్రహ్మసముద్రం మండలం వెంకటాపురం గ్రామంలో జరిగిన కొల్లాపురం జాతరకు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాల బండ్ల ఆంజనేయులు పిలుపు మేరకు వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన విందు భోజనమునకు భారతీయ జనతా పార్టీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర నాయకులు నరసింహారెడ్డి, కళ్యాణదుర్గం నియోజకవర్గం బిజెపి నాయకులు, కార్యకర్తలు విచ్చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ సంధి రెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ పాల వెంకటాపురం గ్రామంలో వెలసిన కొల్లాపురమ్మ ఆశీస్సులతో దీవెనలతో నియోజకవర్గంలోని ప్రజలు రైతులు కార్మిక కర్షకులు అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ ఈ కార్యక్రమానికి నన్ను ముఖ్య అతిథిగా పిలిచిన భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి తలారి కిష్టప్ప, రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి, శ్రీనివాసులుని రాష్ట్ర నాయకులు నర్సింహారెడ్డిని జిల్లా ఉపాధ్యక్షులు ముప్పూరు దేవరాజును సీనియర్ నాయకులు పాలబండ్ల ఆంజనేయులును శాలువా కప్పి సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు ముప్పూరి దేవరాజ్, సీనియర్ నాయకులు బంగారు మల్లారెడ్డి, బ్రహ్మసముద్రం మండల అధ్యక్షుడు గుడిసె పాతన్న, పట్టణ అధ్యక్షుడు పశుపుల సునీల్, సెట్టూరు మండల అధ్యక్షుడు నాగరాజు, కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి తలారి కిష్టప్ప, పవన్ యాదవ్, బండి సుధా, అనిల్, వెంకటరమణ స్వామి, నవీన్ చౌదరి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తరతరాల కళ, తరగని అందం, సంక్రాంతి ముగ్గుల సంప్రదాయం

### లక్ష్మీదేవి ఆహ్వానం, ఇంటి ముందర సంక్రాంతి ముగ్గులు



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : భారతీయ పండుగల్లో సంక్రాంతికి ఉన్న ప్రత్యేకత వేరే, పంటల పండుగగా, ప్రకృతి కృతజ్ఞతలు తెలిపే పండుగగా సంక్రాంతి ప్రతి ఇంట్లో ఆనందాన్ని నింపుతుంది. ఆ ఆనందానికి ముగ్గులు తొలి స్వాగతం పలుకుతాయి. కళ్యాణదుర్గం పట్టణంలో మహిళలు తెల్లవారుజామునే లేచి తమ ఇంటి ముందు శుభ్రం చేసి, ప్రత్యేకంగా బియ్యప్పిండి రంగులు పూలతో ముగ్గులు వేస్తారు. ఈ ముగ్గులు ఇంటికి శుభం, సంపద, శాంతి తీసుకొస్తాయని విశ్వసిస్తారు. ఈ సంక్రాంతి ముగ్గులు సూర్యుడు కుంభం పంటల గింజలు, గంగిరెద్దు, గొబ్బెమ్మలు కనిపిస్తాయి. రైతు జీవితానికి ప్రకృతితో ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తాయని ప్రజలు నమ్ముతారు. అమ్మమ్మల కాలం నుంచి, నేటి తల్లుల వరకు, ఇప్పుడు యువతీ యువకులు వరకు ముగ్గుల సంప్రదాయం కొనసాగుతుంది. ఈ రోజుల్లో ఆధునిక ముగ్గుల డిజైన్లు, ఈ ముగ్గులు వచ్చిన సంప్రదాయ వాసన మాత్రం అలాగే ఉంటుంది. పట్టణంలో మహిళల సృజనాత్మకతకు ఇది పెద్ద వేదికగా మారింది, ఒకరిని మించి మరొకరు అందంగా ముగ్గులు వేసి పండుగకు మరింత కళ తీసుకొస్తున్నారు.

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు

### ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి



ఉరవకొండ, మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డి మాట్లాడుతూ తెలుగుజాతి సగర్వంగా జరుపుకునే అచ్చమైన తెలుగు పండగ సంక్రాంతి అని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు వాకిళ్లన్నీ పండుగ శోభాయ మానంతో కలకలలాడుతూ అచ్చమైన తెలుగుదనం ఉట్టిపడేలా ఈ పండుగ అందరికీ శుభాలను చేకూర్చాలని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా మిత్రులు, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడపాలని, ముఖ్యంగా రైతులకు సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండి ఆనందంగా ఉండాలని వారికి ఆర్థికంగా కలిసి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా సంక్షేమ ఫలాలు అందరికీ చేరి పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ అభివృద్ధిలోకి రావాలని ఆయన కోరుతూ ప్రతి ఒక్కరికి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్రాంతి పండుగ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి....

### మండల కన్వీనర్ కాలువ సన్నన్న



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండల ప్రజ లందరూ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపు కోవాలని, ప్రజలందరికీ సంక్రాంతి శు భాకాంక్షలు కాలువ సన్నన్న తెలిపారు. ఈసందర్భం గా మండల కన్వీనర్ కాలువ సన్నన్న, మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ ప్రజలు సంతోషంగా, జరుపుకోవాలని, నియోజకవర్గంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండ దానికి, ప్రశాంతమైన వాతా వరణంలో సాంప్రదాయ బద్ధంగా ప్రతి గ్రామంలో విభేదాలకు తావు లేకుండా ప్రజలు కలిసి పండుగను జరుపుకోవాలని గుమ్మగట్ట మండల ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు కాలువ సన్నన్న ,విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలపై నిత్యం ఉండాలని ఆశిస్తూ, ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని మండల కన్వీనర్ కాలువ సన్నన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## జిల్లా ప్రజలకు భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు..

### తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెక్క నాగేంద్ర



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలందరికీ భోగి మకర సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెక్క నాగేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని.. ఈ మకర సంక్రాంతి రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నింపాలని, సిరి సంపదలు ఆయురారోగ్యాలతో ఉండాలని చెక్క నాగేంద్ర ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరుస్తూ క్షేత్రస్థాయిలో బలోపేతానికి కృషి చేస్తామని చెక్క నాగేంద్ర అన్నారు.

## ఎస్వీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని ఎస్వి డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా.సి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సూర్యుడు ధనస్సు రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించే రోజున జరుపుకునే ముఖ్యమైన పండుగ సంక్రాంతి.. పండుగను గురించి ప్రత్యేకంగా వివరించారు. కళాశాల వైస్ చైర్మన్ చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ ఇది పంటల సమృద్ధి,కొత్త ఆరంభాలను సూచిస్తుందని తెలియజేస్తూ మూడు రోజులు జరుపుకునే పండుగ సంబరంగా జరుపుకుంటారు. కళాశాల ప్రిన్సిపల్ డా.ఏ.ఎన్.వి ప్రసాద్ మాట్లాడుతూ ఈ పండుగ వ్యవసాయ ప్రాముఖ్యత, సామాజిక ప్రాముఖ్యత, దేవతలకు కృతజ్ఞతలు తెలిపే పండుగ ఇది అని తెలిపారు. తెలుగు శాఖ అధ్యక్షులు డా ఈ. మురళీధర్ మాట్లాడుతూ కొత్త పంటల ఆనందంతో పాటు ప్రేమను పెంచే ఒక ప్రకృతిని పెద్దలను గౌరవించడం, కుటుంబ సభ్యులు సాంస్కృతిక గొప్ప సాంస్కృతిక పండుగ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనాథ్ డా. ఏ. అదెప్పు , డా టి.శ్రీనివాసులు , బి.సత్యా రంగారావు తదితర అధ్యాపక , అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన కుందుర్పి ప్రజలు

### ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి ప్రజలు జరుపుకోవాలని...

### పాడిపంటలు పండి, ప్రజలు ఆనందంగా ఉండాలి ఎమ్మెల్యే



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే సురేంద్రబాబును కుందుర్పి గ్రామ ప్రజలు ఆహ్వానించారు. పట్టణంలోని ప్రజావేదికలో పలు పత్రిక క్యాలెండర్లను, టీవీ డైరీ లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ... సంక్రాంతి పండుగతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పండుగను ప్రశాంత వాతావరణంలో ప్రజలు జరుపుకోవాలని, పాడి పంటలు పండి, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆశించారు.

## స్మశాన వాటిక నిర్వాహకులకు దుప్పులు ఇనుప సామాగ్రి పంపిణీ



గుమ్మగట్ట,మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల కన్వీనర్ కాలువ సన్నన్న చొరవతో అనాది కాలంగా జీవనాధారమైన వృత్తిగా సేవా దృక్పథంతో పనిచేస్తున్న స్మశాన వాటిక నిర్వాహకులకు తెలుగుదేశం పార్టీ నాయకులు పారలు, గడ్డపారలను దప్పులు పంపిణీ చేశారు. బుధవారం గొల్లపల్లి గ్రామ సచివాలయం వద్ద టిడిపి గ్రామ ఇంచార్జ్ ఎన్ ముత్తయ్య, సర్పంచ్ జయన్న, మాజీ సర్పంచ్ వెంకటేశులు, విద్యా కమిటీ చైర్మన్ జంగలి తిప్పేస్వామి పకీరప్ప గారి నాగరాజు, జయన్న రుద్రప్ప లు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాలు సుఖశాంతులతో ఉండాలని వారు కోరారు.

# నిప్పును చెదలు తినలేదు! చంద్రబాబు సచ్ఛీలుడు

**- కాలవ ప్రకటన**



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** నిప్పును తినేయాలకుంటే దాని వేడికి చెదలు మసి కావడం ఖాయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ వ్యవహారంలో చంద్రబాబు నాయుడుపై నాటి వైకాపా ప్రభుత్వం కక్షసాధింపు తో పెట్టిన అక్రమ కేసును నేడు కోర్టు కొట్టివే యడం చాలా ఆనందంగా ఉందని ఓ ప్రకట నలో వెల్లడించారు. అయిదు దశాబ్దాల నిష్కళంక ప్రజానాయకుడికి అవినీతి మరకలంటించాలను కోవడం కూడా అవివేకమన్నారు. చంద్రబాబు విషయం లో సరిగ్గా అదే జరిగిందని, జగన్ రెడ్డి చేసిన రాజకీయ కుట్ర అలస్యంగానైనా బద్దలైందన్నారు. అవినీతి మడుగులో నిండా మునిగిన జగన్ రెడ్డి ఆ బురదను చంద్రబాబుకు అంటించాలనుకున్నాడని విమర్శించారు. అక్రమ కేసులో 53రోజుల పాటు జైలులో గడిపిన చంద్రబాబులో ఇసుమంతైనా భయం కనిపించలేదన్నారు. జగన్ రెడ్డి కబంద హస్తాల నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాలన్న పట్టుదల ఆయనలో పెరిగిందన్నారు. ఫలితంగా 2024 ఎన్నికల్లో 164 స్థానాలతో కూటమి రాష్ట్రంలో అధికారం చేపట్టిందని కాలవ విశ్లేషించారు. స్కిల్ కేసులో నిజాలను తప్పుగా అర్థం చేసుకోవడం వల్లే అలా జరిగిందని దర్యాప్తు సంస్థ ఒప్పుకోవడం, పర్యవసానంగా న్యాయస్థానం సదరు కేసును కొట్టివేయడం నిజానికున్న బలాన్ని నిరూపిస్తోందని వెల్లడించారు.

## ఎమ్మెల్యేకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ముల్లంగి నాగవేణి, టిడిపి నాయకుడు ముల్లంగి నారాయణస్వామి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు బుధవారం సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ ప్రజలందరికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజే శారు. సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకయిన సంక్రాంతి పండుగను ప్రజలందరూ ఆనందో త్సాహాలతో జరుపుకోవాలని, సంక్రాంతి సకల శుభాలు అందించాలని కోరారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ,సంతోషాలతో వర్ధిల్లాలని, విస్తారంగా వర్షాలు కురిసి అన్నదాతలు పాడి పంటలు,భోగ భాగ్యాలు,సిరి సంపదలతో తులతూగాలని, అందరి కుటుంబాలలో ఆనందం వెల్లి విరియాల ని రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## రైతు గెలవాలి.. వ్యవసాయం నిలవాలి..



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండపల్లి గ్రామంలో బుధవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు గెలవాలి వ్యవసాయం నిలవాలి నినాదంతో ఎద్దుల బండ్లతో ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం సీనియర్ నాయకుడు సూర్యనారాయణ రెడ్డి ఉపాధ్యక్షుడు వెంకటరాముడు యాదవులు మాట్లాడుతూ రైతులకు భోగి శుభాకాంక్షలు తెలియజేశారు నేటి నుండి అయినా రైతుల జీవన పరిస్థితులు మారాలని అందుకు ప్రభుత్వం నుండి సరైన ప్రోత్సాహకాలు నాణ్యమైన విత్తనాలు పంటలకు గిట్టుబాటు ధరలు అందాలని రైతులంతా ధాన్యపు రాశులతో కలకలలాడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాడపత్రి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ ఓబిరెడ్డి పూల రంగస్వామి అల్లా బకాష్ కృష్ణమూర్తి నాగరాజు నరేష్ నాగభూషణ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

### విభజనతో రూ.107 కోట్ల ఆదాయాన్ని

# కోల్పోయిన గుంతకల్లు రైల్వే డివిజన్...

**-మరోమారు కుదింపుకు గురైన గుంతకల్లు రైల్వే డివిజన్..**

**-రాయలసీమపై తీవ్ర ప్రభావాన్ని చూపిన దక్షిణ కోస్తా...**

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజన్ మరోసారి కుదింపుకు గురైంది.తాజాగా రాయచూరు-నాల్వార్ సెక్షన్ గుంతకల్లు డివిజన్ నుండి సికింద్రాబాద్ డివిజన్ లో బదలాయించడం తో రూ.107 కోట్ల రూపాయల రెవెన్యూ రాబడిని కోల్పోయింది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు గుంతకల్లు రైల్వే డివిజన్ కు గ్రహ పాటుగా మారింది. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వేలో ఉన్న గుంతకల్లు రైల్వే డివిజన్ లోని రాయచూరు-నాల్వార్ సెక్షన్ ను సికింద్రాబాద్ డివిజన్ లో విలీనం చేయాలని రైల్వేబోర్డు నిర్ణయించడంతో గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో ఉన్న 118 కిలోమీటర్లు, 12 రైల్వే స్టేషన్ లను కోల్పోవడంతోపాటు ఈ సెక్షన్ ద్వారా సాలీన వచ్చే రూ.107 కోట్ల రూపాయల రెవెన్యూ ఆదాయాన్ని సైతం గుంతకల్లు డివిజన్ నష్టపోయింది.

**వివరాల్లోకి వెళితే...** రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులో భాగంగా ప్రస్తుతం గుంతకల్లు రైల్వే డివిజన్ లోని దాదాపు 118 కిలోమీటర్ల రాయచూరు-నాల్వార్ సెక్షన్ ను సికింద్రాబాద్ డివిజన్ లో బదలాయించడం ద్వారా ఈ సెక్షన్ లోని రాయచూరు,యర్మరాస్, చిక్ సాగూర్, యద్లాపూర్,క్రిష్ణా,చేగుంట, సైదాపూర్,లింగేరి, యాద్గీర్,ధనగుండి,షాపూర్ హళ్ళీ, నాల్వార్ స్టేషన్లతో కలిపిమొత్తం 12 రైల్వే స్టేషన్లతో పాటు అక్కడ మంజూరైన 1,179 పోస్టులను, మూడు ప్రైవేటు సైడింగ్స్ సరుకు రవాణా పాయింట్లను, మరో రెండు గూడ్స్ షెడ్ లను, రాయచూరు నుండి కాచిగూడ, బిజాపూర్, గద్వాల,కాచిగూడ,నాందేడ్ లమధ్య తిరిగే ఐదు జతల డెమో/మెమో రైలు సర్వీసులను గుంతకల్లు రైల్వే డివిజన్ పోగొట్టుకుంది. దీంతో కేవలం గుంతకల్లు-రాయచూరు-గుంతకల్లు మధ్య తిరిగే డెమో పాసింజర్ మాత్రమే గుంతకల్లు డివిజన్ కు మిగిలింది. ఇక సిబ్బంది




విషయానికి వస్తే రాయచూరుకు మంజూరైన 778 పోస్టులతోపాటు యర్మరాస్ లో ఆరు,చిక్ సాగూర్ లో మరో ఆరు, యద్లాపూర్ లో 19, ఆర్ టి పి ఎస్ లో-32, క్రిష్ణా-8, చేగుంట-6, సైదాపూర్-12, లింగేరి-9,యాద్గీర్ -284, ధనగుండి-06, నాల్వార్ లో 13 మంది చొప్పున ఈసెక్షన్ లోని మొత్తం 12 రైల్వే స్టేషన్ లలో 1,179 పోస్టులు, రాయచూరు హెల్త్ యూనిట్ ఏడిఎంఓ, రెండు ఏడిఇఎన్, మరో ఏఎస్ టిఇ పోస్టులు, 12 ఎక్స్ సర్వీస్ మెన్ పోస్టులతోఅబఖ్రీశ్రీ పాటు యాద్గీర్ లోని రైలు బోగీల కారా?నాఅబఖ్రీశ్రీను సైతం గుంతకల్లు రైల్వే డివిజన్ కోల్పోయింది.

**ఇదిలా ఉండగా...**

గుంతకల్లు రైల్వే డివిజన్ కుదింపులకు గురికావడం ఇప్పుడేమి కొత్తకాదు 2003 ఏప్రిల్ 01 నుండి అమలులోకి వచ్చిన రైల్వే పునర్వ్యవస్థీకరణలో సైతం గుంతకల్లు డివిజన్ కుదింపుకు గురైన భారీగా నష్టపోయింది. నాడు గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని గుంతకల్లు-తోరణగల్లు-హొస్పేట 66 కిలోమీటర్లు, తోరణగల్లు-బన్నిహట్టి-రంజిత్ పుర 23 కిలోమీటర్ల సెక్షన్లను నాడు కొత్తగా ఏర్పాటు చేసిన నైరుతి రైల్వేజోన్ లో విలీనం చేయడం ద్వారా కారిగ నూరు, పాపినాయకహళ్ళి,రంజిత్ పురా (దోనమలై టౌన్ షిప్), బన్నిహట్టి, తోరణగల్లు, బళ్ళారి కంటోన్మెంట్ (బీజీ)ల నుండి చెన్నై హార్బర్ కు రవాణా చేసే ఇనుప ఖనిజం లోడింగ్ పాయింట్లను హుబ్లీ డివిజన్లో కల్పించడంతో గుంతకల్లు రైల్వే డివిజన్ భారీగా ఆదాయాన్ని కోల్పోయింది. అదే సమయంలోనే నంద్యాల- దొనకొండ మధ్య 152 కిలోమీటర్లను నాడు కొత్తగా ఏర్పాటు చేసిన గుంటూరు డివిజన్లో విలీనం చేయడంతో మొత్తం 241 కిలోమీటర్లు, ప్రస్తుతం కోల్పోతున్న 118 కిలోమీటర్ల రాయచూరు-నాల్వార్ సెక్షన్ ను కలిపి మొత్తంగా 359 కిలోమీటర్లను గుంతకల్లు రైల్వే డివిజన్ భారీ ఎత్తున కోల్పోయింది.

అభివృద్ధిపేరిట రైల్వేలో ఎప్పుడూ పునర్'విభజనలు' జరిగిన గుంతకల్లు డివిజన్ ను ముక్కలు,చెక్కలుగా విడగొట్టి లాగేసుకోవడం ద్వారా గుంతకల్లు రైల్వే డివిజన్ కు న్యాయం కంటే కూడా అన్యాయమే ఎక్కువగా జరిగిందనేది చరిత్ర చెబుతున్న సత్యం.





### పెన్నహొబిలంలో ఉత్సాహంగా...

# సంక్రాంతి ముగ్గుల పోటీలు

**విజేతలకు నగదు బహుమతుల ప్రధానం**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహొబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ప్రాంగణం సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన శోభను సంతరించుకుంది. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సి ఎన్ తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో బుధవారం ఆలయ సిబ్బంది దేవాలయ ఉత్తర ద్వార గోపుర ప్రాంగణంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలకు తెదేపా నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రేగాటి నాగరాజు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జంగడి గోవిందు, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, వరప్రసాద్, మీనుగ రామాంజనేయులు, చాబాల ఎర్రి స్వామి, పార్టీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెదేపా నాయకులు రేగాటి నాగరాజు మాట్లాడుతూ దేవదాయ శాఖ ఆధ్వర్యంలో తొలిసారి సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం హర్షనీయం అన్నారు. భక్తులు, గ్రామ మహిళల్లో సాంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందించాలన్న ఉద్దేశంతో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీలకు 17మంది పేర్లు నమోదు చేసుకున్నారని, ఇందులో 15 మంది మహిళలు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం ఎంతో ఆనందదాయకమన్నారు. ముగ్గుల పోటీల్లో ఉరవకొండ గ్రామానికి చెందిన జంగం నిర్మలమ్మ ప్రథమ స్థానంలో, కోనాపురం గ్రామానికి చెందిన చాకలి ప్రశాంతి ద్వితీయ స్థానంలో, ఉరవకొండ గ్రామానికి చెందిన పూజారి జి శ్రీదేవి తృతీయ స్థానంలో విజేతలుగా నిలిచారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.3వేలు, రెండో బహుమతి రూ.2వేలు, మూడో బహుమతి వెయ్యి రూపాయల నగదు బహుమతులను న్యాయ నిర్ణేతలు అర్చకులు ద్వారకనాథ్ చార్యులు, తెదేపా నాయకులు రేగాటి నాగరాజు చేతులు మీదుగా అందజేశారు. అంతేకాకుండా పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులు ప్రకటించి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, ప్రకాష్, దండా వెంకటేశులు, తెదేపా నాయకులు గురు స్వామి, బిసి తిమ్మారెడ్డి, పెద్ద ఎర్రి స్వామి, ఎన్. గోవిందు, జెసిబి భీమా, యోగానంద్ ఆలయ సిబ్బంది, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

### భోగి త్యాగానికి

# పునరుత్థానికి ప్రతీక

▸▸ మొదటి పేజీ తరువాయి

వీటన్నింటినీ కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ముగ్గులు వేయడం అంటే మహిళలకు ఎంత ఇష్టమో..అంత కష్టంతో కూడుకున్న విషయమన్నారు. ఇంత మంది మహిళలు ఇక్కడికొచ్చి ముగ్గుల పోటీల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఒకర్ని మించి ఒకరు ప్రతిభ చూపిస్తూ ముగ్గులు వేశారన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతల్ని ఎంపిక చేయడం కూడా కష్టంగా మారిందన్నారు. ఈ పండుగలో మంత్రి, ఎస్పీ సతీసమేతంగా పాల్గొనడం కూడా ఇక్కడ మరింత కళ వచ్చిందన్నారు. ఇంతటి ఆహ్లాదకరమైన వాతావరణంలో నేను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య, ప్రముఖ చేనేత టిడిపి నాయకులు సందా రాఘవ,



కొత్తపేట ఆది, బొట్టు కిష్ట, జింకల రాజన్న, గంగారపు రవి, ధనుంజయ నాయుడు, డాక్టర్ దలవాయి కుల్లాయప్ప, బిజెపి నాయకులు పోతుకుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప అఖండజ్యోతి పూజ



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్త పల్లిబండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్నిధానంలో బుధవారం అయ్యప్ప అఖండ జ్యోతి పూజా కార్యక్రమాలు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి ఘనంగా నిర్వహించారు. ముందుగా వినాయక స్వామి సుబ్రహ్మణ్యం, స్వామి,శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి,శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి స్వామి, శివాలయంలో పూజలు నిర్వహించి అనంతరం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి మూల విరాట్ విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు వివిధ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొని స్వామియే శరణం అయ్యప్ప అంటూ నామస్మ రణతో 18 కేజీల కర్పూర నీరాజనం సమర్పించి అఖండజ్యోతి దర్శనం చేసుకొన్నారు. దాతలు సహకారాలతో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా పాలాభిషేకం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లో బుధవారం సీపీఎస్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించు కొని గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డీఏ, డీఆర్‌సి బకాయిలను ప్రభుత్వంచెల్లించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు మురళీధర్ రావు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్ ఉన్న బకాయిలను కూడా ఇప్పటికే 7500 కోట్ల రూపాయలు కూటమి ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో ఎన్టీఏ జిల్లా అధ్యక్షులు పి.శివ శంకర్, ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.ప్రసాద్, మండల కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, రమేష్ నాయక్ నాయకులు బుగిడే గోవిందు, సోంపాలెం నాగ భూషణ, మల్లెపూల రవి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాయి స్పందన ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ ప్రాంతంలో బుధవారం నూతనంగా సాయి స్పందన ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగింది. ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఓకే అతిథులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరై రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. కదిరి పట్టణంలో ఇటీవల కాలంలో పలు ప్రైవేట్ ఆస్పత్రిలో ఏర్పాటు చేస్తున్నారని.. కదిరి నియోజకవర్గం లోని ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ప్రజలు అనంతపురం, బెంగళూరు, తిరుపతి వంటి నగరాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని.. పట్టణంలో వెళుతున్న ఆసుపత్రిలో కారణంగా స్థానికంగానే వైద్య సేవలు పొందే వీళ్ళు కలుగుతుందని.. ప్రైవేటు వైద్యులు సైతం తక్కువ ఫీజుతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచిం చారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ను ఆస్పత్రి నిర్వాహకులు పూలమాలలు వేసి దృశ్యాలవకప్పి సన్మానించారు.



## రైతుల ఇంట సిరులు నింపే సంక్రాంతి

– మనోహర్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ఆది నుంచి నేటి వరకు గ్రామీణ ఆర్థిక రంగ వ్యవస్థకు పునాది, హైందవ సంస్కృతి సాంప్రదాయాల మేరకు ఉత్తరాయన పుణ్యకాల సంకరమనమే సంక్రాంతి అని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. తెలుగు వారి ఆచార వ్యవహారాలు వారసత్వ సంపదగా విలసిల్లుతున్న సంక్రాంతిని ప్రపంచవ్యాప్తంగా గల తెలుగువారు నేటికీ అనుసరిస్తున్నారని, ఎంత దూరాభారమైన సంక్రాంతి నాడు తమ సొంత గ్రామాలకు తరలివచ్చి ఐక్యతగా సంక్రాంతి సంబరాలు ఉత్సాహ పరితంగా నిర్వహించుకోవడం ఒక ఆచారంగా కొనసాగుతోందన్నారు. ప్రకృతిని దైవంగా కొలిచే మన సంస్కృతి, సాంప్రదాయాల మేరకు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పండుగలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.పండిన పంటలు ఇంటికి చేరి ప్రతి రైతు ఇంట పాడి పంటలు సమృ ద్ధిగా ఉంటాయన్నారు. గ్రామీణ ఆర్థిక రంగ వ్యవస్థకు సంక్రాంతి పునాది వంటిదని వచ్చిన పంట ఆధారంగా తమ భవిష్యత్తు అవసరాలను రైతులు ప్రణాళిక బద్ధంగా రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు అత్యం త ఇష్టంగా నిర్వహిం చుకుని సంక్రాంతి పర్వదినం సంద ర్భంగా స్థానిక తెలుగుదేశం నాయకులు వేడుకగా సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి మంటలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు ఏర్పాటు చేసి జానపద గీతాలు ఆలపించారు, వేడు కగా కోడి పందాలు, త్రాడు లాగుడు పోటీలు, కబాడీ, సంక్రాంతి ముగ్గుల పోటీలు వంటి గ్రామీణ క్రీడలను నిర్వహించారు. అనంతరం పరస్పరం శుభా కాంక్షలు తెలుపుతున్నారు. ప్రతి ఇంటా వేడుకగా సంక్రాంతి జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఆంధ్రుల పౌరుష ప్రతాపాలు, వారసత్వ సంపదకు నిదర్శనం కోడిపందాలు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** తెలుగువారి పౌరుష ప్రతాపానికి, ఘన మైన వారసత్వ సంపద కు, ఘన చరిత్రకు సంస్కృతి సాంప్రదాయాలకు సజీవ సాక్ష్యం సంక్రాంతి పర్వదినాలలో నిర్వహించే కోడిపందాలని మండల పరిధిలోని తిమ్మానాయన పాలెం గ్రామ సమీపంలో పలు గ్రామాలకు చెందిన ప్రజల ఆధ్వర్యంలో క్రీడా పోటీల సందర్భంగా పలువురు తెలుగుదేశం నాయ కులు పేర్కొన్నారు. గ్రామీణ రైతాంగ ఐక్యత, సోదర భావం పెంపొందించడానికి ప్రత్యేక సంక్రాంతి పర్వ దినాలలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ క్రీడా పోటీలు నిర్వహించడం, విజేతలను సన్మానించి బహుమతులు అందజేయడం తెలుగువారి ఆచార వ్యవహారాల లో ఒక భాగమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వర్గ వైశ్యామ్యాలకు తావు లేకుండా అందరూ సుఖ సంతోషాలతో కలసి జీవించడానికి సంక్రాంతి పండుగలు ఒక వేదిక అన్నారు. సంక్రాంతి పర్వదినాలలో గ్రామీణ క్రీడలను సజీవంగా నిలపి భావి తరాల వారికి అందించడానికి నిర్వహించే గాలిపటాలు, కోడి పందాలు, కబడ్డీ, ఎద్దుల బండ్లు పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా మానసిక శారీరక వికాసం తో పాటు గ్రామీణులలో నాయకత్వ లక్షణాలు ఐక్యత పెంపొందడం జరుగుతోందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సంక్రాంతి రోజు భోగి మంటలు వేయడం జరుగుతుందని తద్వార పర్యావరణ పరిరక్షణకు అవకాశం లభిస్తుందన్నారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున గ్రామీణులు తరలి వచ్చి ఈ సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్, బాబి, సీనియర్ నాయకులు చినగాని నరసింహ యాదవ్, బండి మల్లికార్జున, గంగాద్రి స్థానిక టిడిపి, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అత్యంత ఉత్సాహభరితంగా క్రీడా పోటీలు నిర్వహించారు.

## ఘనంగా సర్వ ఏకాదశి పూజలు



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెద్దవడుగూరు లో వెలసిన పురాతన దైవ క్షేత్రమైన చెన్నకేశవ ఆలయంలో సర్వ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు జయరామరావు మాట్లాడుతూ ధనుర్మాసం చివరి రోజు భోగి పండుగ ఏకాదశి కలసి రావడం విశిష్టమని ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించామని అలాగే ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణం భగవద్గీత పారాయణం కార్యక్రమాలు నిర్వహించామని అలాగే స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## కమనీయంగా గోదాదేవి కళ్యాణం

..గోవింద నామంతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

..కళ్యాణోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కుటుంబ సభ్యులు



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఉదయము శ్రీ స్వామివారికి సుప్రభాత సేవ పంచామృతాభిషేకం పుష్పాలంకరణ నైవేద్య పూజలు నిర్వహించారు అనంతరం ప్రాణంగాంలో ఏర్పాటు చేసిన కళ్యాణకట్టలో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ కాలవ శ్రీనివాసులు కుమార్తె అల్లుడు పూజలో కూర్చున్నారు అనంతరం కళ్యాణోత్సవ మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం భావించారు ఈ సందర్భంగా కళ్యాణోత్సవాన్ని హాజరైన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈవో నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ఇమ్మిడి సిద్ధ రామేశ్వరస్వామీజీ నుంచి సత్కారం పొందిన జి.వెంకటేష్




**కదిరి, మేజర్ న్యూస్:** తొలి స్వాతంత్ర ఉద్యమ సమరయోధుడు వడ్డే ఓబన్న విరోచితమైన పోరాటాల ద్వారా అమరుడైన విషయం తెలిసిందే. కర్నూలు జిల్లా నంద్యాల తాలూకా కౌలు కుంట్ల గ్రామంలో జన్మించిన వడ్డే ఓబన్న ఆనాటి బ్రిటిష్ వాదులకు వ్యతిరేకంగా సైరా నరసింహారెడ్డి సమకాలీకుడిగా సహచరుడుగా ఎంతో విరోచిత మైనటువంటి పోరాటం ద్వారా దేశభక్తితో దేశ ప్రజల విముక్తి ధ్యేయంగా కడవరకు పోరాటం చేసి 40 సంవత్సరాలకే అమరుడయ్యారు. వడ్డే ఓబన్నకు దేశ వ్యాప్తంగా ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా వడ్డే ఓబన్న జయంతిని ప్రకటించిన సందర్భంలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు చాలా ఉన్నతంగా ఘనంగా జయంతి ఉత్సవాలని నిర్వహించడం జరిగింది. వడ్డెర జాతికుల గురువు శ్రీ శ ఇమ్మిడి సిద్దరామేశ్వర మహా స్వామీజీ చిత్ర దుర్గ మఠం నందు చాలా ఘనంగా వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వడ్డెర కమ్యూనిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ ఓసిసిఐఐ ఏపీ స్టేట్ అధ్యక్షుడు వెంకటేష్ ఘనంగా స్వామీజీ చేతుల మీదుగా సన్మాన సత్కారం పొందారు. ఈ సందర్భంగా వెంకటేష్ ఆంధ్రప్రదేశ్లో వడ్డెర జాతి ప్రజల హక్కుల కోసం చేపట్టిన అనేక కార్యక్రమాలలో ముఖ్యంగా బస్సు యాత్ర లక్షగర్జన కార్యక్రమాలను ప్రస్తావిస్తూ స్వామీజీ వెంకటేష్ ఉద్యమ స్ఫూర్తిని ప్రస్తావించి అభినందించారు.

# పరిటాల వారి ఇంట ఘనంగా భోగి పండుగ

**భోగి మంటలు వేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్**
**పిల్లలకు నిర్వహించే 'భోగి పళ్ల' వేడుకలో శ్రీరామ్ దంపతులు**
**కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషుల మధ్య**
**సందడిగా సాగిన పండుగ**
**పిల్లల్ని ప్రత్యేకంగా ఆశీర్వదించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**





**రామగిరి మేజర్ న్యూస్** తెలుగువారి సాంప్రదాయలకు ప్రతీకగా నిలిచే భోగి పండుగ రామగిరి మండలం వెంకటాపురంలో వైభవంగా సాగింది. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ఈ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా బుధవారం తెల్లవారుజామున వెంకటాపురంలోని నివాసం వద్ద కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలసి భోగి మంటలు వేశారు. పాత వస్తువుల్ని అందులో వేస్తూ మంచు కురిసే చలిలో భోగి మంటల వద్ద గడిపారు. ఆ తర్వాత భోగి పండుగ వేళ పిల్లలకు నిర్వహించే 'భోగి పళ్ల' వేడుకను నిర్వహించారు. పరిటాల శ్రీరామ్ దంపతులు, కుటుంబ సభ్యులతో కలసి చిన్నారులకు రేగు పళ్లతో పాటు చెరుకు గడలు, నాణేలు, అక్షింతలు, పూలు కలిపి పిల్లల తలపై పోశారు. ఎమ్మెల్యే సునీత పిల్లలకు ఆశీస్సులు అందజేశారు. పరిటాల వారి ఇంట ఎంతో సందడిగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని.. కొత్త ఆశలతో, విజయాలకు నాంది పలకాలని ఆకాంక్షించారు. సంక్రాంతి అంటేనే సాంప్రదాయం అన్నారు. మన పెద్దలు అందించిన ఆ సంస్కృతి సాంప్రదాయలను చాలా మంది విస్మరిస్తున్నారని.. భోగిమంటలు, రేగి పళ్లు పోయడం, ఇంటి ముందు ముగ్గులు ఇలా ప్రతి ఒక్కదానికి ఒక ప్రత్యేకమైన కారణం, విశిష్టత ఉందన్నారు. వీటిని నేటి తరం కూడా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ పండుగ గ్రామాల్లో కొత్త శోభ తీసుకురావాలని వారు ఆకాంక్షించారు...

# తాడిమర్రిలో ఘనంగా భోగి పండుగ వేడుకలు





తాడిమర్రి మేజర్ న్యూస్ :- బోగి పండుగను ప్రజలు సంప్రదా యబద్ధంగా, అత్యంత ఉత్సాహంతో ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే గ్రామమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఇంటింటా బోగి మంటలు వెలిగించి పాత సామగ్రిని అగ్నికి ఆహుతి చేశారు. కొత్తదనానికి ఆహ్వానం పలుకుతూ, పాతదాన్ని విడిచిపెట్టే సంప్రదాయానికి ప్రతీకగా బోగి మంటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు ఉదయం నుంచే ఇంటి ముంగిట రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలను గుమ్మడి, బంతి, చేమంతి , కలర్ పూలతో చాల అందంగా అలంకరించారు. గొబ్బెమ్మల చుట్టూ దీపాలు వెలిగించి, పాడిపంటల కోసం దేవుళ్లను ప్రార్థించారు. పిల్లలు కొత్త దుస్తులు ధరించి, బోగి పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొన్నారు. గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతులు తమ వ్యవసాయ పనిముట్లను శుభ్రపరచి, పంటలకు మంచి దిగుబడి రావాలని దేవునికి మొక్కులు తీర్చుకున్నారు. బోగి సందర్భంగా ఎద్దులకు అలంకరణ చేసి, వ్యవసాయ సంప్రదాయాలను గుర్తు చేసుకున్నారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, బోగి పండుగ మన సంస్కృతి సంప్రదాయాలను గుర్తుచేసే పండుగ అని, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. యువత పెద్దల ఆశీస్సులు తీసుకొని పండుగ ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. బోగి పండుగ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ప్రశాంతంగా, సంప్రదాయ వైభవంతో ముగిశాయి.

## కేజీబీవీలో పోస్టులకు దరఖాస్తు చేసుకోండి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : కేజీబీవీలో ఖాళీగా ఉన్న అటెండర్, ఏఎన్ఎం ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులకు అవుట్ సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. బెలుగుప్ప కేజీబీవీలో అటెండర్ మరియు ఐఎన్ఎం పోస్టులకు భర్తీ చేయడానికి మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని, ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు ఈ నెల 12వ తేదీ నుంచి 23వ తేదీలోపు సమగ్ర శిక్ష కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని, పూర్తి వివరాలకు హెచ్టిటిపి://ఎస్ఏఎంఏజిఆర్ఏఎస్హెచ్ఐకెఎస్హెచ్ ఎ.ఎటిపి.బిఎల్ఓజిఎస్పిఓటి.సిఓఎం వెబ్సైట్ను సంప్రదించాల్సిందిగా మండల విద్యాధికారి పేర్కొన్నారు.

### రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీతకు

# సన్మానం నిర్వహించిన ఎమ్మెల్యే పరిటాల సునీత



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత, సమాజ సేవకు అంకితమైన చల్లా కిషోర్ చౌదరిని రాష్ట్ర మాజీ మంత్రి, రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత ఘనంగా సన్మానం చేశారు. విద్యార్థి దశ నుంచే సామాజిక, వినియోగదారుల, లయన్స్ క్లబ్, సువార్త పరిచర్యలో విస్తృతంగా పని చేస్తున్న చల్లా ఇప్పటికే జిల్లా కలెక్టర్ల ద్వారా 23పర్యాయలు, రాష్ట్ర స్థాయిలో పలు అవార్డు లు అందుకొని అలుపెరగని శ్రామికుడిగా సేవలు అందిస్తూ ఇన్ఫిన్స్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాల్లో కుట్టు మిషన్లు 18వేలకు పైగా మహిళలకు పంపిణీ చేయడం గొప్ప అన్నారు. చల్లా కిషోర్ చౌదరి మాట్లాడుతూ ఎన్నో సన్మానాలు అందుకున్నాను, కాని పరిటాల సునీతమ్మ సన్మానం మరింత బాధ్యత పెంచిందని ఇలా నన్ను ప్రోత్సహంగా ఉన్నతికి కారణం అయిన ఇస్తున్న జన్మచ్చిన నాన్న చల్లా రాజశేఖర్ చౌదరికి, నా సతీమణి సెలిన చౌదరి, అల్లుడు నవీన్ లకు అందరికి, ముఖ్యంగా ఇన్ఫిన్స్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ విజయ్ కిశోర్, డైరెక్టర్ వన్నూరు స్వామిలకు అభినందనలు తెలిపారు. చల్లా కిషోర్ చౌదరి ని సన్మానం చేసినందుకు పరిటాల సునీతమ్మ కు జర్నలిస్ట్ లింగప్రసాద్, డాక్టర్ దేశం శ్రీనివాస్ రెడ్డి, ఓబుళరాజు, రిటైర్డ్ అగ్రికల్చర్ జేడీ కృష్ణ మూర్తి, రోజ్లీ రాజేష్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చల్లా కిరణ్ చౌదరి, విద్యుల్లత, ఏపీఆర్టీసీ రాష్ట్ర అధికారి మర్రి స్వామి, వెటర్నరీ మల్లికార్జున, మురళి, విలేకరులు జోసెఫ్ కిశోర్, రఘు, అర్థర్ బాబు, పాస్టర్స్ పాల్, ఐజయ్య తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల్లో ఘనంగా సంక్రాంతి పండుగ

**- భోగి మంటలు వేసి సంబరాలు జరుపుకున్న రైతాంగం**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:**భోగి అనేది మకర సంక్రాంతికి ముందు రోజు జరుపుకునే పండుగ. ఇది పాత అలవాట్లు, కష్టాలను విడిచిపెట్టి కొత్త ఆశలు, కొత్త వెలుగులతో జీవితం ప్రారంభించడానికి సంకేతం. భోగి అంటే త్యాగం, విసర్జన, వెలుగు, వేడి, విశ్వాసం. దక్షిణాయనంలో ఎదురైన కష్టాలను భోగి మంటల్లో కాల్చి, ఉత్తరాయణంలో సుఖసంతోషాల దిశగా పయనించే పండుగ ఇది. పశుసంపద ప్రాముఖ్యత, గ్రామీణ ఐక్యతను గుర్తుచేసే సంక్రాంతి సంబరాలు యువతలో కూడా సంప్రదాయాలపై గౌరవాన్ని పెంపొందిస్తాయి. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో ఈ పండుగను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని రైతాంగం జరుపుకుంటారు. అందులో భాగంగా భోగి పండుగలు పురస్కరించుకొని శివరాం నగర్ లో దానా ఓబిరెడ్డి, శ్రీనివాసులు, వంశీ, కృష్ణారెడ్డి గోపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆదినారాయణ రెడ్డి లు భోగి మంటలు వేసి పాటలు పాడుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## యువకులు క్రీడలలో రాణించాలి



**రాప్తాడు మేజర్ న్యూస్** : రాప్తాడు మండలం గంగలకుంట గ్రామంలోని యువకులు క్రీడలలో రాణించాలని గ్రామ పెద్దలు, దాతలు పిలుపు నిచ్చారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గంగులగుంటలో యువకులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. క్రికెట్ పోటీలలో గెలుపొందిన జట్టు లకు గురుప్రసాద్ మొదటి బహుమతి రూ. 3 వేలు,సురేష్ రెండవ బహుమతి రూ.2 వేలు, చంద్ర లింగం మూడవ బహుమతి రూ.1000, సాంబ శివలకు నాలుగవ బహుమతి రూ. 500 నగదు తో పాటు సీల్డ్ కప్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఒంటారెడ్డి పల్లిలో భోగి సంక్రాంతి సంబరాలు





**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఒంటారెడ్డిపల్లి గ్రామంలో భోగి సంక్రాంతి పండుగ ఘనంగా నిర్వహించి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి శ్రీ పోలేరమ్మ తల్లికి పెద్దమ్మ తల్లికి భక్తాదులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వచ్చే సంవత్సరంలో వర్షాలు బాగా పడి పంటలు బాగా పండి రైతులు కళ్ళల్లో సంతోషాన్ని వెదజల్లాలని అలాగే రైతు కూలీలు అందరూ సంతోషంగా ఉండాలని భక్తులు దేవుణ్ణి వేడుకున్నారు. భోగి మంటలు వేసి అంగరంగ వైభోగంగా గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని దేవుని పూజ కార్యక్రమాలు విజయవంతం చేశారు.

## కన్నుల పండుగగా భంభం బాబా దీక్ష విరమణ. .

**- మారుమోగిన భంగురు నామం.**



**కుందుర్పి,మేజర్ న్యూస్** మండలకేంద్రమైన కుందుర్పితో పాటు ఆపిలేపల్లి,తెనగాల్లు గ్రామాలలో భంభం బాబా దీక్ష విరమణ కార్యక్రమం బుధవారం కన్నుల పండుగ జరిగింది. ప్రతిసంవత్సరం ఆనవాయితీగా సంక్రాత్రి పర్వదినానికి కొన్ని రోజులు ముందు ప్రారంభమైన భంభం బాబా దీక్ష భోగిపండుగ రోజున దీక్షవిరమణ జరుగుతుంది. అందులో భాగంగా బుధవారం బంబం బాబా ఆశ్రమాలలో ఘనంగా ఉపవాసదీక్ష విరమణ కార్యక్రమం నిర్వహించారు.భంభంబాబా చిత్రపటంతో ప్రధానవీధుల గుండా భక్తిగేయాలు ఆలపిస్తూ భంగురువు నామంతో ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భంభంబాబా దీక్షాపరులు భక్తులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన పెద్దవడుగూరు పోలీసులు

## నేరగాళ్లకు సింహ స్వప్నం సీఐ రామసుబ్బయ్య

## నేర పరిశోధనలో బుల్లెట్ వేగంతో దూసుకుపోతున్న ఎస్సై ఆంజనేయులు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్: పెద్దవడుగూరు మండల కేంద్రమైన పెద్దవడుగూరులో ఈ నెల 9వ తారీకు గ్రామ నడిబొడ్డున దొంగలు బాల చిన్న నెట్టికంటయ్యకు చెందిన 25 గొర్రెలు మేకలు దొంగతనం ఫిర్యాదును ఛాలెంజ్ గా తీసుకొని సిఐ రామసుబ్బయ్య ఎస్సై ఆంజనేయులు తమ సిబ్బందితో దర్యాప్తును చేపట్టి ఐదు రోజుల లోపల నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుండి 30 గొర్రెలు 31 మేకలు 12 పొట్టేళ్లు మరియు వాటి రవాణాకు వినియోగించే టాటా పికప్ వాహనాన్ని బుధవారం అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం గ్రామ పరిసర ప్రాంతాలలో నిందితులను ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి మాట్లాడుతూ పెద్దవడుగూరు పోలీస్ సిబ్బంది మరోసారి తమ సత్తా చాటారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన కేసు వివరాలను మరియు నిందితుల వివరాలను మీడియాకు తెలిపారు. నిందితులు దేరంగుల విజయ్ అనంతపురం జిల్లా రాప్తాడు మండలం చిన్మయ నగర్ కు చెందిన పాత నేరస్థుడని అలాగే ఇతనికి సహకారం అందించిన మొండి నాగార్జున అనంతరం చంద్రబాబు నగర్ కు చెందిన వాడని గతంలో విజయ్ కుమార్ పై పలు పోలీస్ స్టేషన్లలో దొంగతనం కేసులో నమోదయి లకు కూడా వెళ్లి వచ్చాడని ఇతనితో పాటు ఇతని స్నేహితులు పెద్దవడుగూరు ముదిగుబ్బ సింహాద్రిపురం లలో పోలీస్ స్టేషన్లో పరిధిలో దొంగతనం చేసిన గొర్రెలు పొట్టేలు మేకలను బుక్కరాయ సముద్రం పరిధిలోని విరుపాక్షనగర్లో దాచి ఉంచారని వాటిని పోలీసులు వెళ్లి స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ ఓబులపతి రామకృష్ణ రామకృష్ణ షాషావలి వస్నూరు తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

– ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కదిరి, మేజర్‌న్యూస్ : తెలుగువారి సాంస్కృతి, సాంప్రదాయాలుతెలియజేసే పండుగ సంక్రాంతి పండుగ అని, నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతిపండుగ పర్వదిన శుభాకాంక్షలను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం పండుగను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. రైతులకు పంటలు చేతికి వచ్చే కాలమని,ఆనందాన్ని కుటుంబ సభ్యులతో పంచుకొని సంతోషించే వేడుక సంక్రాంతి అన్నారు. సంక్రాంతి పండుగ నియోజకవర్గంలోని ప్రతి ఇంటి సిరులు వెల్లి విరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

.. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. సిద్దారెడ్డి



కదిరి, మేజర్‌న్యూస్ : కదిరి నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. సిద్దారెడ్డి సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండుగ అంటే తెలుగువారి సాంప్రదాయ, సంస్కృతికి నిదర్శనమని, ప్రతి కుటుంబం, ప్రతి ఒక్కరూ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మూడు రోజుల పాటు సంక్రాంతి పండుగనుఘనంగా జరుపుకోవాలని ప్రతి ఇంటి పచ్చని తోరణాలు, రంగువల్లులతో పండుగ సంబరాలు వెల్లువిరియాలని.. రైతులు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, ప్రజలందరూ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు.

## వేమన జయంతి ఉత్సవ ఏర్పాట్లను

# పరిశీలించిన ఎమ్మెల్యే కందికుంట

– ప్రతి ఒక్కరికి ఆహ్వానం



గాండ్లపెంట ,మేజర్ న్యూస్ : ఈ నెల 19న మహా కవి యోగివేమన జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వేమన జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతోంది. మండలంలోని కటారుపల్లి గ్రామంలో ప్రజాకవి యోగివేమన జీవ సమాధి వద్ద జయంతి ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు, నాయకులు ఏర్పాటు చేయడం జరుగుతోంది. బుధవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కటారుపల్లి గ్రామాన్ని సందర్శించి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. వేమన ఆలయ సమీపంలో ఈ నెల 19న నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి అధికారులతో చర్చించారు. వేమన జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించడం జరుగుతోందని, ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వేడుకల్లో పాల్గొనే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణ, కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, టీడీపీ మండల కన్వీనర్ గొడ్డు వెలగల ప్రసాద్, నాయకులు వేణుగోపాల్ రెడ్డి దాసిరెడ్డి డీలర్ కేశవరెడ్డి దొనకొండ ఆనంద్ హేమంత్ రెడ్డి అధికారులు, పంచాయతీ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు

## ఉచిత నైపుణ్య శిక్షణ ఉపాధి అవకాశాలు

అనంతపురం, మేజర్ న్యూస్, జనవరి 14: కీట్స్, విజయవాడ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు డి డి యు జి కే వై కార్యక్రమం ద్వారా ఉచిత నైపుణ్య శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు అడ్మిషన్స్ కోఆర్డినేటర్ హరిప్రసాద్ వెల్లడించారు. ఫుల్‌స్టాక్ సాఫ్ట్‌వేర్ వెబ్ దెవలపర్ ( ఖీబశ్రీశ్రీ(ఖ్మిఎ\ నాశీఓ్ఖుతీవ ఔవ\ ణవజవశ్రీశీజువతీ )లి కోర్సు నందు 3 నెలలపాటు ఉచితముగా భోజనము మరియు వసతి సౌకర్యం కల్పించి, కీట్స్, విజయవాడ సెంటర్ నందు ఉచిత నైపుణ్య శిక్షణ కల్పించి శిక్షణ తదనంతరం వివిధ సంస్థల నందు ఉద్యోగ అవకాశములు కల్పించబడును. శిక్షణ సమయంలలో ఈ కోర్సులతోపాటు ప్రతి విద్యార్థికి ఫుల్‌స్టాక్ సాఫ్ట్‌వేర్ వెబ్ దెవలపర్ ఫుల్ స్టాక్, సాఫ్ట్వేర్ వెబ్ దెవలపర్, సి సి ప్లస్ ప్లస్ పైతన్ వెబ్ డిజైనింగ్ కోర్సుతోపాటు స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్స్, లైఫ్ స్కిల్స్ నందు శిక్షణ ఇవ్వబడును. కోర్సు వ్యవధి: 3 నెలలు, వయస్సు: 20 – 28 సంవత్సరాలు. విద్యార్హతలి బీటెక్ బి ఈ పాస్ ఎంబీఏ ఎంసీఏ ఎం ఎస్ సి పాస్ అయిన వారు అభ్యర్థి అర్హులని తెలిపారు. . ప్రతి విద్యార్థికి శిక్షణాకాలం నందు ఉచిత భోజన మరియు వసతి సౌకర్యం కల్పించబడును. శిక్షణానంతరం ప్రతి విద్యార్థికి ప్రభుత్వ సర్టిఫికేట్ కల్పించి, 100% వివిధ సంస్థల యందు ఉద్యోగ / ఉపాధి అవకాశములుకల్పించబడును.మరిన్ని వివరముల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు :లి90004 87423.కావున నిరుద్యోగ యువత ఈ శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకొని ఉపాధి అవకాశములు పొందవలసినదిగా కోరడమైనది. బ్యాచు ను ఈనెల 19వ తేదీ నుంచి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టబద్ధతకు బిల్లు ప్రవేశపెట్టాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ ,ఎస్టీల సమగ్ర అభివృద్ధి కోసం జాతీయస్థాయిలో ఎస్సీ ఎస్టీ సబ్( కాంపోనెంట్) ప్లాన్ కు చట్టబద్ధత కల్పించేలా కేంద్ర ప్రభుత్వం రాబోయే పార్లమెంట్ సమావేశాలలో బిల్లు ప్రవేశపెట్టి తగు చర్యలు చేపట్టాలని ఆల్ ఇండియా ఎస్సీ ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వివిఎం రవిశంకర్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని ఎన్జీవో కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టబద్ధత ప్రస్తుతం కేవలం దేశంలో 2013 సంవత్సరంలో మూడు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక లలో మాత్రమే కల్పించడం జరిగిందని, దేశమంతా చట్టబద్ధత వచ్చేలా కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎంపీలందరూ కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కేంద్ర కార్యవర్గ సభ్యులు సోమశేఖర్ పాల్గొన్నారు.

పిఆర్సి కమిటీ వెంటనే నియమించాలి..



## పిఆర్సి కమిటీ

# వెంటనే నియమించాలి..

## ఏపీటీఎఫ్ డిమాండ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్: ప్రభుత్వం ఉద్యోగులకు డిఏ అరియర్స్ ఇవ్వడం పట్ల సంతోషాన్ని తెలియజేస్తూ మిగిలిన బకాయిలు కూడా వెంటనే చెల్లించాలని అదేవిధంగా ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంతో కాలం నుంచి ఎదురు చేస్తున్న పి.ఆర్.సి కమిటీని వెంటనే నియమించాలని, మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సంఘం తరపున డిమాండ్ చేశారు. జిల్లా శాఖ సబ్ కమిటీ సమావేశం నిర్వహించి ఇటీవల ఎన్నికైన జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం, ఎపిజిఎల్ఐ కార్యాలయం, జడ్పీ కార్యాలయం, ఎస్ ఎస్ ఏ కార్యాలయ అధికారులకు పరిచయం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు కే నరేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు దేశాయ్ నాగరాజు, జిల్లా సబ్ కమిటీ సభ్యులు సూర్యనారాయణ, ఓబన్న, రామాంజనేయులు, రవి, సుభద్ర, రమేష్, రంగనాయకులు శేషఫణిరాజు, రాష్ట్ర కౌన్సిలర్లు లక్ష్మీ ప్రసాద్, జె.వెంకటేశులు, కే వెంకటేశులు, అనిల్ కుమార్ , బి పురుషోత్తం, ఎన్ ఓబులేసు, కల్చరల్ కమిటీ కన్వీనర్ గురురాజ, జీవోల కమిటీ కన్వీనర్ బాలా ప్రసాద్, వివిధ మండల బాధ్యులు ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారులకు భోగిపళ్ళతో దీవెనలు



నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా ప్రజలు భోగి పండుగను ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచే సంప్రదాయ పద్ధతిలో భోగి మంటలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు రేగిపళ్ళతో పలురకాల పత్రాలను సంప్రదాయ పద్ధతిలో చిన్నారులు శిరస్సుపై వేసి తల్లిదండ్రులు వారి బంధువులు ఆశీర్వదించారు. మండలపరిధిలోని రత్నాలపల్లి లో సర్పంచ్ దాసరి శ్రీనాథ్ రెడ్డి, అనసూయమ్మ దంపతులు వారి కుమారుడు దాసరి నిధిష్ రెడ్డి పై భోగి పళ్లతో ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ మసూద్ స్వామి ఉరుసు కార్యక్రమంనకు ముమ్మర ఏర్పాట్లు



శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన హజరత్ సయ్యద్ శ్రీ మసూద్ ఘాజి స్వామి వారి ఉరుసు కార్యక్రమంనకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలతోను ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. శింగనమలలో గంధం వచ్చే దారులన్నీ కంపచెట్లు తొలగించడంతో పాటు రోడ్డుపైన చెత్తను తొలగించడంతో పాటు మురుగు నీటి కాలువలు శు భ్రం చేసి భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఏర్పాట్లను చేస్తున్నారు.పంచాయితీ అధికారులు,విద్యుత్ శాఖ అధికారులు,పోలీస్ శాఖ అధికారులకు ఎప్పటికప్పుడు సలహాలు,సూచనలు అందజేసి కార్యక్రమం ఏర్పాటుల్లో నిమగ్నమైన పనితీరు ప్రజల పైన ఉన్నటువంటి ప్రేమ ఎప్పటికీ మరువనిదని గ్రామస్థులు తెలియజేస్తున్నారు.దీంతో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అందరి మన్ననలు గెలుచుకుని మంచిపేరు తెచ్చుకుంటున్నారు.

# పాల వెంకటాపురం జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే







**దేవి మాత ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలి**
**ఎమ్మెల్యేకు పూలవర్షం కురిపించిన పాల వెంకటాపురం ప్రజలు**
**పాల బండ్ల శ్రీరాములు ఇంట్లో విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బృందం**
**కొల్లాపురమ్మ దేవి కి ప్రత్యేక పూజలు చేసిన - ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండలం పాల వెంకటాపురం గ్రామంలో కొల్లాపూరమ్మ దేవి జాతరలో ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఎమ్మెల్యే ప్రాణ స్నేహితులు ముత్తినేని రాజగోపాల్, ధర్మ తేజ, అవినాష్ చౌదరి, చిత్రదుర్గం గోపి, పాల్గొన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబుకు రాకతో పాల వెంకటాపురం ప్రజలు పూల వర్షం కురిపించి, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల తర్వాత పాల వెంకటాపురం గ్రామంలో దేవి మాత జాతర జరగడం ప్రజలందరూ దేవి మాత పండుగ కలిసి చేయడం ఆనందకరమని, దేవి మాత ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు, పూలమాలలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. కొల్లాపూర మ్మ జాతరలో ప్రజలతో మమేకమై పాల్గొనడం, ప్రజలు నాపై చూపించిన ఆధారణను, మరువలేనని, ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం పార్టీలకు అతీతంగా ప్రజల ఇళ్ల వద్దకు ఎమ్మెల్యే సురేంద్రబాబు వెళ్లి, పాల వెంకటాపురం గ్రామ ప్రజలను పలకరించడంతో జాతరలో ఎమ్మెల్యే పలకరింపు ఆకర్షణీయంగా మారింది. అనంతరం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఇంట్లో విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొన్నారు. దేవి మాత ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు ఎమ్మెల్యే కు గజ మాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ చౌదరి, అమర పాతిరెడ్డి, అమర గంగిరెడ్డి, పాల బండ్ల లోకేష్, అమర చెన్నకేశవరెడ్డి, వడ్డే నారాయణ, గొల్ల శివ యాదవ్, బోయ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**- ఎద్దుల బండిపై వచ్చి పండుగను ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్**
**- భోగి పండుగతో ప్రజల జీవితం కొత్త దిశలో సాగాలి**
**- కీలు గుర్రాలు గురవయ్యలతో కలిసి నర్తించిన మంత్రి సత్య కుమార్ యాదవ్**






**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగను బుధవారం ధర్మవరం పట్టణం కాలేజ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ సతీ సమేతంగా వచ్చి పండుగను ప్రారంభించారు. అనంతరం కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన శ్రీ విఘ్నేశ్వర స్వామి ప్రత్యేక పూజల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. తదుపరి భోగి మంటలు వెలిగించి పండుగకు శుభారంభం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భోగి అనేది మకర సంక్రాంతికి ముందు రోజు జరుపుకునే పండుగ. ఇది పాత అలవాట్లు, కష్టాలను విడిచిపెట్టి కొత్త ఆశలు, కొత్త వెలుగులతో జీవితం ప్రారంభించడానికి సంకేతం. భోగి అంటే త్యాగం, విసర్జన, వెలుగు, వేడి, విశ్వాసం. దక్షిణాయనంలో ఎదురైన కష్టాలను భోగి మంటల్లో కాల్చి, ఉత్తరాయణంలో సుఖసంతోషాల దిశగా పయనించే పండుగ ఇది అని మంత్రి పేర్కొన్నారు.మన సంస్కృతి, సంప్రదాయాలు తరతరాలకు అందాలంటే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం జరగాలి. అనంతరం హరిదాసు -- గంగిరెద్దు ప్రదర్శనలు, గ్రామీణ కుటీరాలు, పాల పొంగులు, నవధాన్యాల ప్రదర్శన, కీలు గుర్రాలు, గురవయ్యలు, వూరుములు వంటి సంప్రదాయ కళారూపాలను మంత్రి ఆసక్తిగా వీక్షించారు. అలాగే మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్స్, తోలుబొమ్మలాట, సోలార్, అగ్రికల్చర్, హార్టికల్చర్ స్టాల్స్‌ను కూడా పరిశీలించారు. కీలుగుర్రాలు, గురవయ్యలు, వూరుములు కళాకారులతో కలిసి మంత్రి స్వయంగా నృత్యాలు చేయడం, డ్రమ్స్ వాయించడం ద్వారా అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచారు.

## గుట్టుచప్పుడు
# కాకుండా ప్రారంభం..

**ప్రజా ప్రతినిధులు కనపడలేదా..?**

**గుర్రు మంటున్న అధికారపక్ష నేతలు**




**అనంతపురం, మేజర్ న్యూస్** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యవసర వైద్య విభాగానికి అదనంగా 8 బెడ్లతో కూడిన నూతన విభాగాన్ని గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చెందిన ఓ ఉన్నతాధికారిని బుధవారం ప్రారంభించారు. ఇటీవల భారీ అవినీతి అక్రమాలకు పాల్పడి 8 లక్షల వ్యయంతో 40 బెడ్లుగా ఉన్న వాటిని ఎనిమిది గంటలకు కుదించి వాటిలో భారీ మొత్తంలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఎలాంటి గుట్టుచపడు కాకుండా ప్రారంభించడంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. కనీసం ప్రారంభించిన అనంతరం అక్కడ సిబ్బందిని కూడా నియమించకుండా నర్లక్ష్య వైఖరితో బ్రష్టు పట్టించారని తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**ప్రజా ప్రతినిధులు అంటే లెక్క లేదా..**

గతంలోనూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మదర్ మిల్క్ బ్యాంక్ ప్రారంభోత్సవం, నూతన విశ్రాంతి ధామం ఏర్పాటు చేసే సమయంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కు ఎలాంటి నివేదికలు సమర్పించకుండా ఆయన కనీసం కార్యక్రమానికి కూడా రాని పరిస్థితి గతంలో కొనసాగింది. కావాలని ఇక్కడి అధికారులు ఆయనను పక్కన పెట్టారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయినా వారికి ఏమి సంబంధం అంటూ యదేచ్ఛగా ఇక్కడి అధికారులతో సంబంధిత ఉన్నతాధికారిని వెల్లడించినట్లుగా తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఎవరికి సమాచారం అందించకుండా ప్రారంభించడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భారీ మొత్తంలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో ఎక్కడ ఆ వ్యవహారం బయటికి వస్తుందని మీరు గుర్తు చప్పుడు కాకుండా ప్రారంభించినట్లుగా విమర్శిస్తున్నారు. ఏకంగా పండుగ సమయంలో ఎవరికి అనుమానం రాకుండా కళ్ళు మూసుకుని దానిని ప్రారంభించారని విమర్శిస్తున్నారు. అదేవిధంగా కేవలం ఎనిమిది బెడ్లకు మాత్రమే పరిమితం చేయడంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. గతంలో ఆత్మారాం సూపరింటెండెంట్ గా వ్యవహరిస్తున్న నేపథ్యంలో 40 బెడ్ల మార్చి ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఉన్నతాధికారిని తమ విభాగానికి అదనంగా రూములను కేటాయించి ఈ వ్యవహారంలో అత్యంత దిగజారుడు వ్యవహారంతో మొత్తం ఆసుపత్రిని తప్పుదోవ పట్టించారని విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లాలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఉన్న ఆయనకు కూడా సమాచారం అందించకుండా ప్రారంభించడంపై ఆయన వర్గీయులు కూడా దీనిపై మల్ల గుర్రాలు పడుతున్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ఫిబ్రవరి 16నే..
# శ్రీ కృష్ణ దేవరాయల జయంతి"

**పునరుద్ఘాటించిన చరిత్రకారుడు మైనాస్వామి**



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్విజయనగర సామ్రాజ్య మహా చక్రవర్తి శ్రీక్రిష్ణదేవరాయల జయంతిని కొన్ని దశాబ్దాల నుంచి ఫిబ్రవరి 16న మాత్రమే జరుపుకొంటున్నారని, జయంతి విషయంలో సందిగ్ధం అనవసరమని చరిత్రకారుడు మైనాస్వామి పునరుద్ఘాటించారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో చరిత్రకారుడు మైనాస్వామి స్పష్టం చేశారు.1929 నుంచి ఫిబ్రవరి 16న జరుగుతున్న రాయలవారి జయంతిని, రెండు మూడు సంవత్సరాల నుంచి కొందరు జనవరి 17న, మరికొందరు జనవరి 27న జరిపారని పేర్కొన్నారు. ముఖ్యంగా 90 శాతం మంది రాయలవారి అభిమానులు, వివిధ సంఘాల వారు, సాహితీ వేత్తలు ఫిబ్రవరి 16న కృష్ణరాయల జయంతిని నిర్వహించారని మైనాస్వామి వివరించారు. సాహితీవేత్తలు కళాకారులైన సోదరులు శ్రీ రొద్దం హనుమంతరావు (విశ్రాంత డిజిపి శ్రీ రొద్దంప్రభాకరరావు తండ్రి), శ్రీ రొద్దం రాజారావు ల నేతృత్వంలో రాయలవారి జయంతి ఉత్సవాలు పెనుకొండ గగన్ మహల్ లో వైభవంగా నిర్వహించాలని"ఫిబ్రవరి 16న" నిర్ణయించారు. శ్రీక్రిష్ణదేవరాయల కుమార్తె "మోహనాంగి మరియు ఆమె రాసిన మరీచి పరిణయం" అనేది ఒక కట్టుకథ అని "సమగ్రాంధ్ర సాహిత్యం" సృష్టికర్త- ప్రఖ్యాత పరిశోధకుడు డాక్టర్ ఆరుద్ర.. 'జమీన్ రైతు' పత్రికలో 1975లో రాసిన ఒక వ్యాసంలో స్పష్టం చేశారు. అదే అంశాన్ని ప్రస్తావిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ 2025లో ముద్రించిన 'భువన విజయం' పుస్తకం 92వ పేజీలో మోహనాంగిని కల్పిత పాత్రగా పేర్కొన్నారని చరిత్రకారుడు చెప్పారు.రాయలవారి జీవితంలో ఫిబ్రవరి 16వ తేదీకి ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా ...ఉదయగిరి దుర్గంపై విజయనగర బావుటా ఎగురవేసిన తరువాత, అక్కడి నుంచి విజయ జ్ఞాపికగా మోసుకొచ్చిన బాలకృష్ణుని సుందర విగ్రహాన్ని హంపిలోని కృష్ణ కోవెలలో రాయలవారు 'ఫిబ్రవరి 16న' ప్రతిష్ఠ చేసినట్టు పలు శాసనాలు చెబుతున్నాయని మైనాస్వామి తెలియజేశారు.ఈ చారిత్రాత్మక నేపథ్యాన్ని కొనసాగిస్తూ శ్రీ క్రిష్ణ రాయల జయంతిని "ఫిబ్రవరి 16న" జరుపుకోవడం సమంజసమని మైనాస్వామి స్పష్టం చేశారు.విజయనగర సామ్రాజ్యం మరియు శ్రీక్రిష్ణదేవ రాయలపై మద్రాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ నేలటూరు వెంకటరమణయ్య విశేషంగా పరిశోధనలు చేసి పలు పుస్తకాలు ముద్రించారు.

# సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు

**గెలుపొందిన మహిళలకు పట్టుచీర, నగదు బహుమానం**

**పోటీలో పాల్గొన్న ఆడబిడ్డలందరికీ చీరలు పంపిణీ**







**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగలి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు, క్రికెట్ పోటీలు, కోళ్లకు కత్తులు కట్టకుండా కోళ్ల పందాలు, ఎద్దుల పోటీలను టిడిపి నాయకులు అధికారులతో కలిసి బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఉత్సవాలను నిర్వహిస్తుండడంతో మండలంలోని చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వందలాది మంది మహిళలు యువతులు బాలికలు, తిలకించడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ ముగ్గుల పోటీలలో దాదాపు 105 మంది మహిళలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇందులో ఐదుగురుని విజేతలుగా ప్రకటించి ప్రథమ బహుమతి అగళి గ్రామంవైశ్యకులానికి చెందిన భవ్యకు 5000 రూపాయలు నగదు, పట్టుచీర, ద్వితీయ బహుమతి రామనపల్లి గ్రామానికి చెందిన రమ్యకు 4000 రూపాయల నగదు పట్టు చీర,తృతీయ బహుమతి ఇరిగేపల్లి గ్రామానికి చెందిన రత్నమ్మకు 3000 వేల రూపాయలు నగదు పట్టు చీర, నాల్గవ బహుమతి కింద ఇరిగేపల్లి గ్రామానికి చెందిన ఆశకు 2000 రూపాయలు నగదు పట్టుచీర 5వ బహుమతి కింద అగళి గ్రామానికి చెందిన రేఖకు 1000 రూపాయలు నగదు పట్టు చీర బహుమతులుగా అందజేసి మిగిలిన 100 మంది మహిళలకు చీరలను అందజేశారు. ముగ్గుల పోటీలలో డిప్యూటీ ఎంపీడీవో పద్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి,జూనియర్ అసిస్టెంట్ అమృతవల్లి జడ్జీలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి, శ్రీనివాస్ మూర్తిలు ఎద్దుల బండిని తోలుతూ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు టపాకాయలను పేల్చుతూ ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం లోనే ఎక్కడా లేని విధంగా రంగోలి కార్యక్రమం నిర్వహించడం చాలా అద్భుతంగా ఉందని ఈ సందర్భంగా నిర్వాహకులైన జడ్పిటిసి ఉమేష్ ను సబికులతో చప్పట్లు కొట్టించి ఆయనకు సహకరించిన టిడిపి నాయకులకు గుండుమల తిప్పేస్వామి ధన్యవాదాలు తెలిపారు. వచ్చే సంవత్సరం కూడా ఇంతకు మించి బాగా జరుపుకోవాలని వరి పైరు నాటడం పోటీలు నిర్వహించి అందరికీ భోజన సౌకర్యం కూడా కల్పించాలని ఆయన ఆకాంక్షించారు. నేటితరం బాలికలకు రంగోలి వేయడం రాదని సంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయడానికి ఇలాంటి పోటీలు నిర్వహిస్తూ ప్రోత్సహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని పోటీలో పాల్గొన్న ప్రతి ఆడబిడ్డలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచి టిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, డైరెక్టర్ పి. శివప్ప. మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, లైన్మెన్ నరసింహమూర్తి, టీపొడి రాజన్న, జిల్లా పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ సర్పంచ్ రంగప్ప, మాజీ సర్పంచ్ లు శివలింగప్ప, రవికుమార్, శివన్న, రాజగోపాల్,రాజేష్ గౌడ, డిప్యూటీ ఎంపీడీవో లు రెడ్డి ప్రకాష్, పద్మ, సెక్రెటరీలు రంగనాథ్, మహేష్, రాజు నాయక్, తదితర నాయకులు టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోర్టు ఉత్తర్వుల మేరకు.. నరిగమ్మ గుడి సమస్యను పరిష్కరించాలి

- మత విద్వేషాలతో రెచ్చగొడుతున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- నేడు భోగి మంటలలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ప్రతుల దహనం
- సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : హైకోర్టు ఉత్తర్వులు మేరకు.. నరిగమ్మ గుడి సమస్యను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నగర శివారులోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న నరిగమ్మ గుడి వివాదాన్ని .. మత విద్వేషాలకు తావు లేకుండా బాధ్యతగా రాజకీయ పార్టీలు వ్యవహరించి, ప్రజలలో చీలికలను తీసుకువచ్చే ప్రకటనలు ఇవ్వకుండా అక్కడ రోడ్డుకు అడ్డంగా ఉన్న గుడిని పూజారి కోర్టుకు తెలిపిన విధంగా వ్యవహరించి సమస్యను పక్కదారి పట్టకుండా చూడాలన్నారు. దేవాలయాలకు ఎవరు వ్యతిరేకం కాదని కానీ గుడి పేరుతో ప్రజల మధ్య విభేదాలను సృష్టించే సాంస్కృతిని ప్రేరాపిస్తున్న వ్యక్తులు,సంఘాలు, రాజకీయ పార్టీలు అక్కడ జరుగుతున్న ప్రమాదాలు, ప్రమాదాలతో చనిపోతున్న వారి కుటుంబాల పరిస్థితులు కూడా అర్థం చేసుకోవాలన్నారు.రోడ్డుకు మధ్యలో గుడి ఉన్న,మసీదు ఉన్న,చర్చి ఉన్న వాటిని తొలగించాలనె సుప్రీంకోర్టు తీర్పును అందరు గౌరవించాలన్నారు.నరిగమ్మ గుడి తరలింపు పై కోర్టులో ఇరువురు వాదనలు విన్న తర్వాత తీర్పు వెలుబడిందనీ, గుడి పూజారి కోర్టుకు గుడిని వేరే చోటకు మార్పుకు అంగీకరించారని, పేర్కొన్న తర్వాత కూడ ఇలాంటి రాద్ధాంతాలు చేయటం సరైనది కాదన్నారు.ప్రజలు ఎవరు నరిగమ్మ గుడికి వ్యతిరేకం కాదనీ,అక్కడ గుడి స్థానంలో ప్రభుత్వం ఇచ్చిన 5 సెంట్ల స్థలంలో గుడి నిర్మాణం కూడా జరిగినట్లు తెలుస్తుందన్నారు. రాజకీయం చేయకుండా ప్రజల అవసరాలు నిమిత్తం వారి భద్రతను దృష్టిలో ఉంచుకొని కోర్టు తీర్పు మేరకు ఈ సమస్యను పరిష్కరించాలని దీనిని ఏ పార్టీలు గాని సంఘాలు గాని,మత సంఘాలు గాని, వ్యక్తులు గాని,ఎవరు గుడిని తొలగించలేరని ఇది కేవలం కోర్టు ఉత్తర్వులు నరిగమ్మ గుడిని తొలగించారని ప్రజలందరూ సహకరించాలని తెలిపారు గుడి పేరుతో మత విద్వేషాలతో ప్రజలను రెచ్చగొడుతున్న వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ విధానాన్ని ఖండిస్తూ రేపు అనంతపురం జిల్లా వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ పత్రాలను భోగి మంటలలో దహనం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు మల్లికార్జున, రాజారెడ్డి, నగర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్, వైఎల్ రామాంజనేయులు, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం అందించిన ఎంపీటీసీ మహబూబ్ బీ



అనంతపురం, మేజర్ న్యూస్ నూతన వధూవరులకు శుభాకాంక్షలను అనంతపురం రూరల్ మండల పరిధిలోని రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ తెలిపారు. రుద్రంపేట పంచాయతీ పరిధి లోని ఏ ఎం డీ ఫంక్షన్ హాల్ లో వలిమా రిసెప్షన్ లో పాల్గొని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ మహబూబ్ బీ షేక్ మునీర్, నూర్-ఏ- చెస్మి వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభ కార్యక్రమంలో కక్కలపల్లి వైయస్సార్సీపి సర్పంచ్ కిష్టప్ప, వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ వలి పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన ఏపీఎంసీప నాయకులు



అనంతపురం, మేజర్ న్యూస్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఏపీ ఎంసీఏ ప్రధాన కార్యదర్శి బీర్రు సందీప్ హరికృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గణేష్ లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలోని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆయనకు వివరించారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించారు.

## ఉరుముల కళాకారులను గుర్తించండి

**ఫిబ్రవరి 14న ఐక్య పోరాటం సమితి జమ్మలబండ లో మాల మహానాడు**



గుడిబండ మేజర్ న్యూస్:-గుడిబండ మండల పరిధిలోని జమ్మలబండ గ్రామపంచాయతీ లో ఫిబ్రవరి 14న ఉరుముల కళాకారుల గుర్తించి పెన్షన్ అవకాశం పై ఎదురు చూస్తున్న ఉరుము కళాకారులకు పెన్షన్ అంశం పై ఐదు మండలాల మాల మహానాడు ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు మండల మాల మహానాడు ప్రధాన కార్యదర్శి టి. గోవిందరాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరుముల కళాకారు లకు పెన్షన్ కల్పించాలన్నది ప్రజల ఆకాంక్ష. ఈ అంశంపై ఐక్యంగా చర్చించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నాం. అవసరమైతే ధర్నాలు, ఉద్యమాలు చేపట్టాలా అనే అంశంపై నియోజకవర్గ అధ్యక్షుడు సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు.ఈ సమావేశాన్ని విజయవంతం చేయలని ఐదు మండలాల మాల మహానాడు సభ్యులు సమిష్టిగా హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు

## కన్నుల పండుగగా భోగి పండుగ.

**భోగిమంటలతో కళకళ.**

కుందుర్పి( మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని కుందుర్పి తోపాటు మండల వ్యాప్తంగా అన్నిగ్రామాల్లోని భోగి పండుగ కన్నుల పండుగ నిర్వహించు కున్నారు. అనేకమంది మహిళలు తెల్లవారున లేచి రంగురంగుల ముగ్గులువేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గొబ్బెమ్మలను పెట్టి భోగి మంటలుతో భోగిపండుగ సంతోషంగా జరుపుకున్నారు.

# ఖాకీ నుంచి పంచె దాకా!!

## పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో సంక్రాంతి సంబరాలు





**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** ఖాకీ దుస్తుల్లో నిత్యం కర్తవ్య నిర్వహణే జీవనంగా గడిపే పోలీసు కుటుంబాలకు ఈసారి సంక్రాంతి పండుగ ప్రత్యేకంగా నిలిచింది. గ్రామీణ సంస్కృతి ఉట్టిపడేలా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంప్రదాయ సంక్రాంతి సంబరాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ జగదీష్, ఆయన సతీమణి శ్రీమతి హేమ జగదీష్ గారు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సంబరాలను ప్రారంభించారు. భోగి మంటలు, రంగవల్లులు, గాలిపటాల ఎగరవేతతో హెడ్ క్వార్టర్స్ ప్రాంగణం పల్లె సంబరాల తాలూకు సందడితో మార్మోగింది.పండుగ అంటే సంప్రదాయమే అన్నట్టుగా పోలీసు అధికారులు, సిబ్బంది పంచెలు, పట్టుబట్టల్లో కనిపించగా ఎప్పుడూ ఖాకీ దుస్తుల్లోనే కనిపించే పోలీసుల ఈ రూపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా ఎస్పీ గారి గుండాట, ఉట్టి కొట్టడం వంటి సంప్రదాయ క్రీడల ప్రదర్శనలు ప్రేక్షకులను ఉత్సాహపరిచాయి. అలంకరించిన ఎద్దుల బండి ఎక్కి రైతు బిడ్డలా ఎద్దుల బండి తోలుతూ ఎస్పీ గారు అందరినీ ఆకట్టుకున్నారు. పోలీసు సిబ్బంది వేసిన రంగురంగుల ముగ్గులను ఎస్పీ దంపతులు పరిశీలించి ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు. చిన్నారులకు బహుమతులను శ్రీమతి హేమ జగదీష్ గారి చేతుల మీదుగా అందజేశారు. పోలీసు కుటుంబ సభ్యులు, పిల్లల ఆనందం కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ,జగదీష్ గారు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని ప్రజలంతా శాంతియుతంగా, ఆనందంగా జీవించాలని, ముఖ్యంగా రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. పోలీసు సిబ్బంది విధుల్లో ఎప్పుడూ బిజీగా ఉంటారని, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మానసిక ఉల్లాసాన్ని కలిగించి మరింత ఉత్తేజంతో విధులు నిర్వర్తించేందుకు దోహదపడతాయన్నారు. సంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి శ్రీ అశ్విని మణిదీప్ గారు, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీలు వి. శ్రీనివాసరావు, నీలకంఠేశ్వరరెడ్డి (ఏఆర్), పలువురు సీఐలు, ఆర్ఐలు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఖాకీ వెనుకనున్న కుటుంబాల ఆనందాన్ని ప్రతిబింబించిన ఈ సంక్రాంతి సంబరాలు జిల్లా పోలీస్ శాఖకు మరింత సాన్నిహిత్యాన్ని తీసుకొచ్చాయి.



### డ్రగ్స్ కు బానిసై... భవిష్యత్తును

# అంధకారం చేసుకోవద్దు

– సిపిఎం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** డ్రగ్స్ ను యువత భవిష్యత్తును కాపాడాలని.. ఎన్నికల్లో కూటమి ప్రభావితం ఇచ్చిన హామీలను అమలు చేయాలని భోగి పండుగ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలో టవర్ క్లాక్ వద్ద డ్రగ్స్ మత్తు సంస్కృతిని, డ్రగ్స్ మాఫియా లను ప్రతీకగా చూపించే డ్రగ్స్ భూతం దిష్టిబొమ్మను మంటల్లో దహనం చేశారు చేశారు . సిపిఎం నగర కార్యదర్శి రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ మత్తు ప్రమాదకరంగా విస్తరిస్తోందని, ముఖ్యంగా విద్యార్థులు యువత డ్రగ్స్ కు బానిసై.. భవిష్యత్తును అంధకారంలోకి నెట్టబడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పండుగ రోజుల్లో కూడా డ్రగ్స్ దందా నిర్భయంగా కొనసాగుతుండడం ప్రభుత్వ వైఫల్యాన్ని కి నిదర్శనమని విమర్శించారు.డ్రగ్స్ వ్యాప్తికి రాజకీయ ఆశ్రయం పోలీస్ వ్యవస్థలోని నిర్లక్ష్యం కారణమవుతున్నాయని సిపిఎం ఆరోపించిందని, డ్రగ్స్ వ్యాపారాన్ని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీని ప్రభావంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాకముందు అనేక రకాల హామీలను ఇచ్చి అధికారంలో వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న హామీలు అమలు చేయడంలో విఫలం చెందారని తెలిపారు. ఇప్పటికైనా గంజాయిని పూర్తిగా నిర్మూలించాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు వలి,ఇర్ఫాన్, ప్రకాష్, ఓబులేసు , రాజు,ఎర్రి స్వామి, రామాంజనమ్మ, అశ్విని, శంషాద్ , శంకర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ యూత్ అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 14:** మండల పరిధిలోని కెంకెర గ్రామంలో బుధవారం భోగి సంక్రాంతి సందర్భంగా ప్రతి ఏటా గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువకుల నైపుణ్యాన్ని బయటకి తీయడానికి జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను ఘనంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఆర్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు నరసింహప్ప, ప్రధాన కార్యదర్శి శివన్న, ప్రారంభించినట్లు జై భీమ్ యూత్ అసోసియేషన్ యువకులు తెలిపారు. జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలను చేపడితే గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యార్థులు చైతన్యవంతులు కావడానికి మరియు ఇతర యువకులు ఆసక్తి పెరగడానికి ఆస్కారం ఉందని ఆయన తెలియజేశారు. ఇందులో గెలుపు పొందిన యువకులకు మొదటి బహుమతి 12,000/- రూపాయలను, ద్వితీయ బహుమతి 6000/- రూపాయలను ఇవ్వనున్నట్లు జై భీమ్ యూత్ అసోసియేషన్ యువకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు నరసింహప్ప, ప్రధాన కార్యదర్శి శివన్న, జై భీమ్ యూత్ అసోసియేషన్ యువకులు, ప్రభాకర్ మారుతి, శివరాజ్, మంజునాథ్, భరత్, భూతరాజ్, హనుమంతరాయ, ఆటోమాను, యానిమేటర్ సిద్దేశ్వర, జై భీమ్ యూత్ అసోసియేషన్ యువకులు క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలపై రేగిపళ్లను పోసి.. ఆశీర్వదించిన తల్లిదండ్రులు



**కదిరి టౌన్, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పర్వదిన వేడుకలలో భాగంగా బుధవారం కదిరి పట్టణ ప్రజలు భోగి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. తెల్లవారుజామున ఇళ్ల ముందు భోగి మంటలు వేసి, ఆటపాటలతో పెద్దఎత్తున పట్టణవాసులు వేడుకలు జరుపుకోవడం జరిగింది. దక్షిణాయానికి చివరి రోజుగా భోగి అని పిలుస్తారని, అందుకే దక్షిణాయానంలో పడ్డ కష్టాలు, బాధలను భోగి మంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి.. రాబోయే ఉత్తరాయణ కాలంలో సుఖసంతోషాలను ప్రసాదించాలని భోగి వేడుకను జరుపుకోవడం జరుగుతుందని పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారం.

## సీపీఐ ఎప్పటికీ పేద, బడుగు, కార్మిక పక్షానే

–సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** సీపీఐ ఎప్పటికీ పేద, బడుగు, కార్మిక పక్షానే రాజీలేని పోరాటం చేస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి .మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం సిపిఐ కే, కే .కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు మల్లికార్జున ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వేలాది పేదలకు రక్షణగా వుండటంతో పాటు పక్కా ఇంటితో సహ పేదలకు పంచడం జరిగిందని ఒక దశలో కమ్యూనిస్టు పార్టీ పిలుపునందుకొని వేలాది పేదలు, కార్మికులు తరలి వచ్చే వారని గుర్తు చేశారు. సిపిఐ నాయకత్వాన సిపిఐ వందేళ్ల, సంక్రాంతి పండుగ సందర్భంగా కాలనీలో వందలాది మంది మహిళలచే ముగ్గుల పోటీలు నిర్వహించడం మనందరి ఐక్యతను చాటుతుందన్నారు. అనంతరము ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి బహుమతులు ప్రధానం చేశారు. జనవరి 18న జరగనున్న సిపిఐ శతాబ్దోత్సవాలను జయప్రదం చేయాలని సి. మల్లికార్జున పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ సీనియర్ నాయకులు కె. పోతులయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ, రూరల్ మండల కార్యదర్శి జి. నరేష్, సహాయ కార్యదర్శి జి. దుర్గాప్రసాద్ ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ్య,డబ్బ్యా నియోజకవర్గ కార్యదర్శి జి. శారద శాఖ కార్యదర్శి యుగేంద్రరెడ్డి, గూగూడు కద్దీలా నాగరాజు, కుళ్లాయప్ప, వెంకటేష్, బాబు, రాజు, చంద్రకాళ,లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉరుముల కళాకారులను గుర్తించండి

### ఫిబ్రవరి 14న ఐక్య పోరాటం సమితి
### జమ్మలబండలో మాల మహానాడు



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండల పరిధిలోని జమ్మలబండ గ్రామపంచాయతీ లో ఫిబ్రవరి 14న ఉరుముల కళాకారుల గుర్తించి పెన్షన్ అవకాశం పై ఎదురు చూస్తున్న ఉరుము కళాకారులకు పెన్షన్ అంశం పై ఐదు మండలాల మాల మహానాడు ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు మండల మాల మహానాడు ప్రధాన కార్యదర్శి టి. గోవిందరాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరుముల కళాకారు లకు పెన్షన్ కల్పించాలన్నది ప్రజల ఆకాంక్ష. ఈ అంశంపై ఐక్యంగా చర్చించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నాం. అవసరమైతే ధర్నాలు, ఉద్యమాలు చేపట్టాలా అనే అంశంపై నియోజకవర్గ అధ్యక్షుడు సూచన మేరకు నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు.ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఐదు మండలాల మాల మహానాడు సభ్యులు సమిష్టిగా హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.











# ధర్మవరంలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**– మంత్రి సత్యకుమార్, ఎస్పీ సతీష్ కుమార్ దంపతులు హాజరు**

**– ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పరిటాల శ్రీరామ్**

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరంలో సంక్రాంతి సంబరాలు నూతన శోభను తీసుకొచ్చాయి. ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ దంపతులు హాజరు కాగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవగా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి హాజరై కాలేజీ మైదానం నందు నిర్వహించిన సంక్రాంతి పండుగను స్వయంగా వీక్షించారు.
















## నూతన వధూవరులకు ఆశీర్వాదం అందించిన ఎంపీటీసీ మహబూబ్ బీ

**అనంతపురం, మేజర్ న్యూస్ జనవరి 14:** నూతన వధూవరులకు శుభాకాంక్షలను అనంతపురం రూరల్ మండల పరిధిలోని రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ తెలిపారు. రుద్రంపేట పంచాయతీ పరిధి లోని ఏ ఎం డీ ఫంక్షన్ హాల్ లో వలిమా రిసెప్షన్ లో పాల్గొని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ మహబూబ్ బీ షేక్ మునీర్, నూర్-ఏ- చెస్మి వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభ కార్యక్రమంలో కక్కలపల్లి వైయస్సార్సీపి సర్పంచ్ కిష్టప్ప, వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ వలి పాల్గొన్నారు.

# పిపిపి విధానంతో పేదలకు వైద్య విద్యను దూరం చేసేందుకు కుట్ర

### – సిపిఐ జిల్లా కార్యాలయంలో ప్రైవేటీకరణ జీవోలను భోగిమంటల్లో వేసి దహనం




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పిపిపి విధానంను తీసుకొచ్చి.. పేదలకు వైద్య విద్యను దూరం చేసేందుకు కుట్ర చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి విమర్శించారు. బుధవారం నగరంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో వైద్య కళాశాలల పిపిపి విధానాన్ని రద్దు చేయాలని, మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ జీవో ప్రజలను సిపిఐ నాయకులు భోగిమంటల్లో వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి మాట్లాడుతూ పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. ప్రతిపక్షంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వైద్య విద్యకు పేదలకు దూరం చేసే పద్ధతుల్లో 107 108 జీవోలను తీసుకువచ్చి వైద్య విద్యను 50% ప్రైవేటీకరణ చేస్తే అప్పటిలో ప్రతిపక్షంలో ఉన్న టిడిపి గగ్గోలు పెట్టి పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే వంద రోజుల్లో 107 108 జీవోలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తవుతున్నప్పటికీ ఇచ్చిన హామీలలో భాగంగా జీవోలను రద్దు చేయకపోగా 100% వైద్య విద్యను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేటీకరణ విధానాన్ని రద్దు చేయకపోతే... భవిష్యత్తులో ఉద్యమం తీవ్రతరం చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జె రాజారెడ్డి, నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య ,రమణయ్య, రాజేష్ ,సంతోష్, కుళ్లాయి స్వామి ,చిరంజీవి, నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, జిల్లా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటం

### - ఏఐవైఎఫ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనలో, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణకు ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. పిపిపి విధానం అమలు ప్రతులను భోగి మంటల్లో దానం చేశారు. ఏఐ వైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు తీవ్రమవుతుండగా, ప్రభుత్వం మాత్రం ప్రైవేటీకరణ, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ విధానాలను ప్రోత్సహిస్తూ యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఉద్యోగ హామీలు అమలు కాకుండా కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు కొత్రేషా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ను అమలు చేయాలని, ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. యువత హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమాలు ఆగవని స్పష్టం చేశారు. నిరుద్యోగ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోరుతూ జనవరి 30న “చలో విజయవాడ” కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనుంజయ , నగర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, శ్రీనివాస్ , సహాయక కార్యదర్శి సురేంద్ర , శాఖ కార్యదర్శి బండారు తేజ, రియాజ్ ఖాన్ ,మున్నా, బషీర్, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.